


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 297 | శుక్రవారం 6 డిశంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 297 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 6 FRIDAY DECEMBER 2024 PAGES : 8 Rs :2-00



## పిల్లల చదువులు, వ్యక్తిత్వ వికాసం, నాణ్యమైన విద్యాబోధన అందించే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది

రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 05: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ లు గురువారం బాపట్లకు చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళితో కలిసి బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలు, సభా వేదిక ఏర్పాట్లను మంత్రులు పరిశీలించారు. మెగా విద్యార్థుల పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కి హాజరయ్యేందుకు వస్తున్నందున పాఠశాల తరగతి గదులు, విద్యార్థుల తల్లులకు నిర్వహించే రంగవల్లులు, తండ్రులకు నిర్వహించే టగ్గాఫ్ వార్ పోటీల నిర్వహణ, ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. వర్షం వస్తే కార్యక్రమానికి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సభా వేదిక, ప్రాంగణం ఏర్పాట్లను సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలలో 919 మంది విద్యార్థులు నమోదు కాగా, ప్రస్తుతం 818 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని మంత్రులకు కలెక్టర్ వివరించారు. తరగతి గదుల విశాలత లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పిఎ సిస్టం నడిపించడంలో అవాంతరాలు రాకుండా చర్యలు తీసుకోవాలని సమాచార శాఖ ఏడిని ఇంచార్జి మంత్రి ఆదేశించారు. మీడియా పాసుల ఇవ్వడంలో సమస్యలు రాకుండా చూడాలన్నారు. పాఠశాల ప్రాంగణమంతా కలియతిరిగారు. రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 7వ తేదీన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లు ప్రారంభవంవుతాయని జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బాపట్లలో నిర్వహించే రాష్ట్రస్థాయి కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ, హెచ్ ఆర్ డి మంత్రి నారా లోకేష్ హాజరవుతున్నారని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. పాఠశాలల అభివృద్ధి, పిల్లల చదువులు, వ్యక్తిత్వ వికాసం పెంపొందించడానికే రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు ఎలా చదువుతున్నారు, ఏ రంగాల్లో ఆసక్తితో ఉన్నారనే అంశాలను గుర్తించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. విద్యార్థులు నిర్లప్తంగా ఉంటే అందుకు కారణాలు, వారిలో అసంతృప్తి, ఏ సబ్జెక్టులలో బలహీనంగా ఉన్నారో గుర్తించి వారిని సరైన మార్గంలోకి తెచ్చేలా తల్లిదండ్రులతో చర్చించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థులలో క్రమశిక్షణ నేర్పేలా తల్లిదండ్రులకు వ్యక్తిగత క్రమశిక్షణ అలవర్చడం, వారి నుంచి సూచనలు, సలహాలు తీసు కుం టామన్నారు. ఎన్ సి ఆర్ టి నిబంధనల ప్రకారం పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతుందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించి, విద్యాభి వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు.







పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం, సరైన విధానంలో విద్యాబోధన సాగుతుందో లేదో తెలుసుకుంటామన్నారు. పిల్లల చదువులు, వ్యక్తిత్వ వికాసం, నాణ్యమైన విద్యాబోధన అందించే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములైన పూర్వ విద్యార్థులను గుర్తించి ఆహ్వానించడం, అభినందించడం ద్వారా వారిని ప్రోత్సహించినట్లు అవుతుందన్నారు. మరింత మంది ముందుకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు ఎవరి నియోజకవర్గాలలో వారు ఈ తల్లిదండ్రుల సమావేశానికి హాజరు కావాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఎక్కడా రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా సాదాసీదాగా రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమం నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రాజకీయ పార్టీ నాయకులు పాల్గొనడం, పార్టీ జెండాలు, బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వంటివి లేకుండా పూర్తిగా తల్లిదండ్రులతోనే ఈ సమావేశం జరిగేలా ప్రణాళికల రూపొందించినట్లు వివరించారు. కేవలం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా సర్వసాధారణంగానే సమావేశాలు నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. 2014 నుంచి 2019 వరకు బాపట్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఫలితాలు 90 శాతానికి పైగా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం 29 శాతానికి పడిపోయాయని మంత్రి చెప్పారు. విద్యాభివృద్ధి అంటే మౌలిక సదుపాయాలు మాత్రమేకాదని, నిబంధనల మేరకు ఉపాధ్యాయులను నియమించడం, విద్యా బోధనపై దృష్టి సారించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల, చీరాల, పర్చూరు శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, ఎం ఎం కొండయ్య, ఏలూరి సాంబశివరావు, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బుడా చైర్మన్ రాజశేఖరబాబు, మాజీ శాసనసభ్యులు చీరాల గోవర్ధన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జమిలి అంటున్నారు-ఇలా చేస్తే కానీ.. జగన్ కామెంట్స్..

అమరావతి: ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరునెలలైన సందర్భంగా ప్రభుత్వ తప్పిదాలను, ఎన్నికల హామీలు విస్మరించడాన్ని జనంలోకి తీసుకెళ్లేందుకు వైసీపీ అధినేత జగన్ సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా వచ్చే ఏడాది సంక్రాంతి తర్వాత జిల్లాల్లో టూర్ ప్రారంభిస్తానని ఇప్పటికే ఆయన ప్రకటించారు. ఇవాళ శ్రీకాకుళం జిల్లాకు చెందిన పార్టీ నేతలతో జరిగిన భేటీలో జగన్ ఈ టూర్ పై మరిన్ని వివరాలు వెల్లడించారు.కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు అయిందని, ప్రజల తరపున నిలబడాల్సిన సమయం వచ్చిందని వైసీపీ నేతలకు జగన్ తెలిపారు. ఆరు నెలల ప్రభుత్వ పాలన వేగంగా నడిచిపోయిందని, జమిలి అంటున్నారని. అందరం చురుగ్గా ప్రజల తరపున పనిచేయాలని జగన్ వారికి సూచించారు. ప్రజల తరపున గళం వినిపించాలని కోరారు. ప్రతిఒక్కరూ ప్రజలకేం కావాలి, వారికి తోడుగా అండగా ఉండాలని దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని, ఇలాంటి



సమయంలోనే మనం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రతి ఒక్కరూ దీన్ని గుర్తుపెట్టుకోవాలని జగన్ కోరారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలన్నారు. తన జిల్లాల పర్యటన కార్యక్రమం సంక్రాంతి తర్వాత జనవరి మూడో వారం నుంచి ప్రారంభం అవుతుందని జగన్ తెలిపారు. అక్కడే నిద్ర చేస్తానని వెల్లడించారు. ప్రతి బుధవారం, గురువారం ఒక్కో పార్లమెంటు నియోజ కవర్గంలో రెండు రోజులు అక్కడే ఉంటానన్నారు. కార్యకర్తలతో మమేకం అవుతానని, కార్యకర్తలతో జగనన్న, పార్టీ బలోపేతానికి దిశ నిర్దేశం అన్న పేరుతో ఈ కార్యక్రమం చేస్తానన్నారు.పార్టీ గట్టిగా నిలబడాలంటే ఆర్గనైజేషన్ బలంగా ఉండాలని, ప్రతి గ్రామంలోనూ, మండలంలోనూ, నియోజకవర్గంలో వైయస్సార్సీపీ బలంగా ఉందని జగన్ తెలిపారు. దీన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. తన పర్యటన లోగా జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి పార్టీ కమిటీలు పూర్తి చేయాలని వారికి సూచించారు. తన కార్యక్రమం మొదలైనప్పుడుఈ కమిటీల పూర్తైన తర్వాత ప్రతి సభ్యుడికీ సోషల్ మీడియా మాధ్యమ ంలో ఉండే ట్విట్టర్, ఇన్ స్టా, ఫేస్ బుక్, వాట్సప్, యూట్యూబ్ అన్ని అకౌంట్లు ఉండాలన్నారు. మన గ్రామంలో ఏం జరుగుతున్నా అన్యాయాన్ని ప్రశ్నించా లన్నారు. ఆసుపత్రిలో డాక్టర్ ఎందుకు లేడని, పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని, అమ్మఒడి ఏమైందని.. ఇలా ప్రతిదీ ఫోటో తీసి అప్ లోడ్ చేయాలన్నారు.

## మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం...

### డిప్యూటీ సీఎంలుగా షిండే, అజిత్ పవార్

న్యూఢిల్లీ : మహారాష్ట్ర ముఖ్య మంత్రిగా దేవేంద్ర ఫడ్న వీస్ ప్రమాణ స్వీకారం చేశారు. శివసేన అధినేత ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. వారితో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఫడ్నవీస్



మూడోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. దక్షిణ ముంబైలోని ఆజాద్ మైదానంలో ఈ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది.ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్, ఏపీ సీఎం చంద్రబాబు, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ సహా ఎన్డీయే పాలిత రాష్ట్రాల నుంచి 19 మంది సీఎంలు హాజరయ్యారు.

## పీఎస్ఎల్వీ-సి59 రాకెట్ ప్రయోగం సక్సెస్... శాస్త్రవేత్తలను అభినందించిన ఇస్రో ఛైర్మన్





అమరావతి: శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి నిర్వహించిన పీఎస్ఎల్వీ-సి59 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ఈఎస్ఏ)కి చెందిన ప్రోబా-3 ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ-సి59 రాకెట్ అత్యంత కచ్చితత్వంతో, నిర్దేశిత కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఈ ప్రయోగం సక్సెస్ అయిన నేపథ్యంలో, ఇస్రో ఛైర్మన్ డాక్టర్ సోమనాథ్ శాస్త్రవేత్తలను అభినందించారు. సూర్యుడి బాహ్య వాతావరణం కరోనాపై ప్రోబా ఉపగ్రహాలు చేపట్టే ప్రయోగాలకు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నామని వెల్లడించారు. ఎన్ఎస్ఐఎల్ భాగస్వామ్యంతో ఈ ప్రయోగం చేపట్టామని తెలిపారు. పీఎస్ఎల్వీ రాకెట్ సామర్థ్యానికి ఈ ప్రయోగం గీటురాయిలా నిలుస్తుందని ఇస్రో ఓ ప్రకటనలో పేర్కొంది. అంతర్జాతీయ అంతరిక్ష ఆవిష్కరణల రంగంలో భారత్ కీలక పాత్ర ఈ ప్రయోగం ద్వారా స్పష్టమైందని వివరించింది.

## ప్రజలకు చట్టాలంటే భయం లేదు... వారి నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు: నితిన్ గడ్కరీ



న్యూఢిల్లీ : రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలంటే ప్రజలకు భయం లేకుండా పోయిందన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల నిత్యం ఎంతోమంది ప్రాణాలు కోల్పోతునారన్నారు. తానూ రోడ్డు ప్రమాద బాధితుడినే అని తెలిపారు.పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్రమంత్రి లోక్ సభలో సమాధానం ఇచ్చారు. దేశంలో ఏడాది కాలంలో 1.68 లక్షల మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని... ఇందులో 60 శాతం మంది యువకులే ఉన్నట్లు తెలిపారు. మహారాష్ట్రలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో రోడ్డు ప్రమాదంలో తన కాలు విరిగినట్లు చెప్పారు. అందుకే ఈ అంశం తనకు చాలా ప్రత్యేకమైనదని అన్నారు. ప్రజాప్రతినిధులు, మీడియా, ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గించడం సాధ్యం కాదన్నారు. జరిమానాలు ఎంత పెంచినా ప్రజలు నిబంధనలు పాటించడం లేదని వాపోయారు. రోడ్ ఇంజినీరింగ్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్, సమర్థవంతంగా చట్టాల అమలు, ప్రజలకు అవగాహన... ఈ నాలుగు ముఖ్యమైన అంశాలన్నారు. చాలామంది రెడ్ సిగ్నల్ పడితే ఆగరు... హెల్మెట్ పెట్టుకోరని వాపోయారు. నిన్న తన కళ్లముందే ఓ కారు రెడ్ సిగ్నల్‌ను క్రాస్ చేసిందన్నారు.

## పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు: మంత్రి నాదెండ్ల





విశాఖపట్నం: పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల జాయింట్ కలెక్టర్లు, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల అధికారులతో మంత్రి ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి నాదెండ్ల కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా రేషన్ బియ్యం విషయంలో అక్రమాలపై ఎట్టిపరిస్థితుల్లో వెనక్కి తగ్గొద్దని అధికారులకు సూచించారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై నేర తీవ్రతను బట్టి పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. 6(ఏ) కేసులు, సీజ్ చేసే విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేశారు. అలాగే జిల్లాల్లో ధాన్యం సేకరణ, సమస్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇక ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1.61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# ఎడిటోరియల్

## ధృతరాష్ట్ర కౌగిలి!

మహాయుతి కూటమి నాయకుడిగా ఎంపికైన దేవేంద్ర ఫడ్నవిస్‌ను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయాలంటూ మహారాష్ట్ర గవర్నర్ బుధవారంనాడు ఆహ్వానించడంతో పది రోజుల అనిశ్చితికి ఎట్టకేలకు తెర పడింది. కీలకమైన ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎవరన్నదానిపై సస్పెన్స్ వీడిపోయింది. నవంబర్ 23న ప్రకటించిన ఫలితాల్లో మహాయుతికి ఊహించనంత భారీ మెజార్టీ- 288లో 230 సీట్లు లభించినా- ముఖ్యమంత్రి ఎవరన్నది పీటముడి పడడంతో ఆ కూటమికి ఘన విజయం పొందిన సంతోషం ఆవిరైనంత పనయ్యింది. అనిశ్చితి, గందరగోళంతోపాటు ముంబయి రాజకీయాల్ని పరిష్కరించడానికి ఢిల్లీ వంక చూడాల్సిన దుస్థితి మహాయుతి నేతలకు దాపురించింది. పదవుల పంపకాల్లో పేచీ బిజెపి అధిష్టానానికి కూడా తల బొప్పికట్టిందని కథనాలు వెలువడ్డాయి. ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా వున్న ఏక్‌నాథ్ షిండే ఆ పీఠాన్ని వదలబోనని మొరాయించడం ఒకవైపు, అత్యధిక స్థానాలు పొందిన బిజెపికే ముఖ్యమంత్రి పదవి అంటూ కమలనాథులు పట్టుబట్టడం ఓ ప్రహసనంగా మారింది. తామేమీ తక్కువ కాదంటూ ఎన్‌సిపి నేత అజిత్ పవార్ తన వాటా కోసం ఉభయ పక్షాలతోనూ బేరసారాలు సాగించారని వార్తలొచ్చాయి. మొత్తంగా మహాయుతి కూటమిలోని నేతలు పైకి నవ్వుతూ స్టేట్‌మెంట్లు ఇచ్చినా..లోనమాత్రం కుతకుతలాడిపోయారు. ఒక దశలో సిఎం కాకుండా డెప్యూటీ ఇస్తే తమకే హోంశాఖను ఇవ్వాలని శివసేన పట్టుబట్టింది. మరోవైపు షిండే తనయుడ్ని డిప్యూటీ అని తెర మీదకు తెచ్చాక ఆ ప్రతిపాదనకు సానుకూలత రాకపోవడంతో తూచ్.. అన్నారనీ మీడియా కథనాలు.. ఇలాంటి తతంగాలన్నీ నడిచాక ఏక్‌నాథ్ షిండేతో బిజెపి నాయకుడు దేవేంద్ర ఫడ్నవిస్ మంగళవారం సాయంత్రం భేటీ.. బుధవారంనాడు తొలుత బిజెపి శాసనసభాపక్షం, ఆ తరువాత మహాయుతి శాసనసభ్యుల సమావేశం .. ఇలా కథ ఒక కొలిక్కి వచ్చింది. ఎట్టకేలకు ఐదవ తేదీన ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం జరిగినాగాని తరువాత మంత్రివర్గ కూర్పు, శాఖల కేటాయింపుల్లో ఎన్ని పేచీలు వస్తాయో, ఏ విధంగా తలెత్తి ఎలాంటి మలుపులు తిరుగుతాయో ఎవరూ చెప్పలేరు. మహాయుతి కూటమికి సంఖ్యా బలం భారీగా వున్నప్పటికీ పదవుల పంపకాల్లో విభేదాలవల్ల అది బలహీనంగానే కొనసాగుతుందని ప్రాథమిక పరిణామాలు విదితం చేస్తున్నాయి. దేశ ఆర్థిక రాజధానిగా చెప్పబడే ముంబయి నగరం, ఆ రాష్ట్రంలో ఇటువంటి అనిశ్చిత పరిస్థితి శుభస్కరం కాదు.శివసేన పార్టీ నేడున్న పరిస్థితి చూసి పలువురు జాలి పడుతున్నారు. ఎన్నికల్లో 57 స్థానాల్లో గెలుపొందినా ఆ ఎమ్మెల్యేలను కమలనాథులు ఆ పార్టీలో కొనసాగనిస్తారా అన్నది అనేకమంది సందేహం. బీహార్‌లో జెడియుని ముక్కలు చేయడం, రామ్‌విలాస్ పాశ్వాన్ పార్టీలో చాలామందిని మింగేయడం పలువురికి గుర్తుండే వుంటుంది. స్నేహం చేసిన పార్టీలను నిర్వీర్యం చేయడమూ బిజెపి మరో ఎత్తుగడ. ఆ విధంగానే అకాలీదళ్ క్రమంగా బలహీనపడింది. హర్యానాలో చిన్న చిన్న ముక్కలుగా ఏర్పడిన ప్రాంతీయ పార్టీలను కొందరికి పదవులిచ్చి ఇంకొందరిని బెదిరించీ తమ పార్టీలోకి లాక్కున్న బిజెపి చరిత్ర జగమెరిగిందే! బిజెపి ఏ పార్టీతో చెలిమి చేసినా దాని పని అయిపోయినట్టే! ఆ విషయం జెడియు, అకాలీదళ్, ఇప్పుడు శివసేన (షిండే గ్రూపు)ను చూస్తే తేటతెల్లమవుతుంది. అలాగే దాంతో పరోక్ష స్నేహం చేసిన పార్టీలు కూడా వైసిపి, బిఆర్ఎస్, బిజెడి మాదిరిగా శంకరగిరి మాన్యాలు పట్టడం ఖాయం. అది ముమ్మాటికీ ఓ సుడిగుండం. చిక్కితే అంతే సంగతులు! ఆంధ్రప్రదేశ్‌లో కూడా షిండేలున్నారని, భవిష్యత్తులో ఇక్కడా అలాంటి పరిణామాలు పునరావృతమవుతాయనీ ఇంతకుముందు ఊహాగానాలు వినిపించాయి. అలాంటివి భవిష్యత్తులో జరిగినా ఆశ్చర్యపడనక్కరలేదు. అధికారం, పదవీవ్యామోహం వారిని ఆ విధంగా లాక్కుపోతాయి. అయితే ఎ.పి షిండేలుగా అవుతారనుకున్న వారు మాత్రం మహారాష్ట్ర షిండే అనుభవాన్ని గుర్తెరగడం ఎంతో అవసరం. అలాగే చెలిమి చేసిన, చేస్తున్నవారూ యోచించడమూ అంతే అవసరం. అది ధృతరాష్ట్ర కౌగిలి సుమా! తస్మాత్ జాగ్రత్త!!

# ప్రతి ధాన్యపు బస్తా ను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది



రాయల్ జర్నలిజం (వేమూరు) డిసెంబర్ 05: రైతుల వద్ద నుంచి ప్రతి ధాన్యపు బస్తా ను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.గురువారం వేమూరు నియోజకవర్గంలోని జంపని,కొల్లూరులో మంత్రులు పార్థసారథి, గొట్టిపాటి రవికుమార్ , ఎమ్మెల్యే ఆనందబా బులు వరి ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులు అధైర్య పడాల్సిన పనిలేదని రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 17 శాతం నుండి 22 శాతం వరకు తేమ ఉన్న కొనుగోలు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. అందుకు విరుద్ధంగా మిల్లర్లు ప్రవర్తిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఈ సందర్భంగా రైతులను ధాన్యం కొనుగోలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, రైతులు సమస్యలు విన్న మంత్రి పార్థసారథి అక్కడే ఉన్న జిల్లా జాయింట్ కలెక్టర్ కు రైతులు ఇబ్బందులు పడకుండా సజావుగా ధాన్యం అమ్ముకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదని అట్టి మిల్లర్లను పై చర్యలు తీసుకోవాలని సూచించారు, తేమ శాతం లో వ్యత్యాసం చూపి మిల్లర్లు రైతులు వద్ద నుంచి తరుగు రూపంలో ఎక్కువ మోతాదులో దాన్యం వసూలు చేస్తున్నారని మంత్రికి ఫిర్యాదు చేయగా అలా చేసిన మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, కొనుగోలు కేంద్రంలో చూసినటువంటి శాతానికి మిల్లర్లు కొనుగోలు చేయాలని ఆ విధంగా కాకుండా మిల్లుకు వెళ్లిన తర్వాత మళ్లీ శాతం చూడటం సహితం కాదన్నారు ఈ విషయంపై మిల్లర్లకు సూచనలు ఇవ్వాలని జెసి ఆదేశించారు అనంతరం ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కొనుగోలు కేంద్రాల్లో దళారుల ప్రవేశించి రైతులను దోపిడీ చేశారని ప్రస్తుత ప్రభుత్వంలో దోపిడీదారులకు తావు లేకుండా ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్టు గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా వ్యవసాయ అధికారి వై రామకృష్ణ , జిల్లా సివిల్ సప్లై అధికారి విలియమ్స్, రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి , మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, షేక్ హనీఫ్, వేల్పుల రవి ప్రసాద్, వట్టిప్రోలు యోబు, అమ్మిశెట్టి కిషోర్, మన్నే పసి, గొట్టుపాటి నరహరి ప్రసాద్, తాసిల్దార్ సుశీల,ఇన్చార్జి ఏ డి ఏ విజయ్ బాబు, మండల వ్యవసాయ అధికారి సునీత, వివిధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ స్థలంలో అంబేద్కర్ పార్కు ఎర్పాటు చేయాలి



రాయల్ జర్నలిజం (చీరాల) డిసెంబర్ 05: చీరాల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు నివాసాల సమీపంలో నిర్మించ తలపెట్టిన మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్మాణాన్ని నిలుపుదల చేసి ఆ స్థలంలో డా!!బి. ఆర్. అంబేడ్కర్ పార్కు ఎర్పాటు చేయాలని పలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు ప్లాంట్ నిర్మాణం చేయ తలపెట్టిన స్థలాన్ని గురువారం పలు ప్రజా సంఘాల నాయకులు పరిశీలించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ ప్లాంట్ నిర్మాణాన్ని వ్యతిరేకించడం లేదని, ప్రజల నివాసాల సమీపంలో నిర్మాణం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల నివాసాలకు దగ్గరగా, మురుగు పారుదల అవకాశం లేనిదగ్గర ఈ ప్లాంట్ నిర్మాణం చేయ తలపెట్టడం దుర్మార్గమన్నారు. ఇలాంటి ప్లాంట్ నిర్మాణం చేయాలంటే ప్రజల నివాసాల కు 1కిలోమీటరు నుండి 3కిలో మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని పాల్యూషన్ బోర్డ్ నిభందనలు వున్నప్పటికి 100 మీటర్ల దూరంలోనే సుమారు 5000మంది చిన్నపిల్లలు చదువుకునే స్కూల్ వుంది. 500మీ. పరిధిలో చుట్టూ 15000 మంది దళితులు, గిరిజనులు నివాసముంటున్నారు అని, కేవలం 70 మీటర్లు దూరంలో నే 500 కుటుంబాలు నివాసముంటున్న రోశయ్య కాలనీ వుంది అని అన్నారు. ఈపాటికే డ్రైనేజీ వాటర్ ఇటువైపు పారుదల లేక నీరు నిల్వ ఉండి పశువులు ఈ మురుగునీరు త్రాగి మృత్యు వాత పడుతున్నట్లు, పంట పొలాలు కూడా ఈ నీటివల్ల కలుషితం అవుతున్నట్లు, భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని స్థానికు ఆందోళన చెందుతున్నారు అని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇక్కడ నిర్మించ తలపెట్టిన ప్లాంట్ నీ నిలుపుదల చేసి పట్టణానికి దూరంగా ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, గుర్తించిన స్థలంతో పాటు అన్యాక్రాంతం అయిన భూమిని కూడా గుర్తించి ఆ స్తలంలో డా!!బి. ఆర్. అంబేడ్కర్ పార్కు ఎర్పాటు చేయాలనీ డిమాండ్ చేసారు. కార్యక్రమం లో సిపిఎం నాయకులు ఎన్. బాబూరావు, బలహీన వర్గాల సమాఖ్య నాయకులు గోసాల ఆశీర్వాదం, కే.వి.పి.ఎస్. నాయకులు ఎల్. జయరాజు, పి.యూ.సీ.ఎల్. నాయకులు దుడ్డు విజయ్ సుందర్, సవనం శామ్యూల్, స్థానిక కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ నేల దినోత్సవం కార్యక్రమం



రామసముద్రం.డిసెంబర్ 5 రాయల్ జర్నలిజం. రామ సముద్రం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో ప్రపంచ నేల దినోత్సవం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారి మోహన్ కుమార్ ఆయన మాట్లాడుతూ మన గ్రహం మనుగడ మట్టితో విలువైన లింక్‌పై ఆధారపడి ఉంటుంది.మన ఆహారంలో 95 శాతానికి పైగా నేలల నుండి వస్తుంది. అంతేకాకుండా, మొక్కలకు అవసరమైన సహజంగా లభించే 18 రసాయన మూలకాలలో 15 వాటిని సరఫరా చేస్తాయి అన్నారు. అయితే వాతావరణ మార్పులు మరియు మానవ కార్యకలాపాల నేపథ్యంలో మన నేలలు క్షీణించబడుతున్నాయి. ఎరోషన్ సహజ సమతుల్యతను దెబ్బతీస్తుంది.అన్ని రకాల జీవులకు నీటి చొరబాటు మరియు లభ్యతను తగ్గిస్తుంది మరియు ఆహారంలో విటమిన్లు మరియు పోషకాల స్థాయిని తగ్గిస్తుంది.కనీస సాగు, పంట భ్రమణం, సేంద్రియ పదార్థాల జోడింపు మరియు కవర్ పంట వంటి స్థిరమైన నేల నిర్వహణ పద్ధతులు, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, కోతను మరియు కాలుష్యాన్ని తగ్గించడం మరియు నీటి చొరబాటు మరియు నిల్వను మెరుగుపరచడం. ఈ పద్ధతులు నేల జీవవైవిధ్యాన్ని సంరక్షిస్తాయి, సంతానోత్పత్తిని మెరుగుపరుస్తాయి మరియు వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా పోరాటంలో కీలక పాత్ర పోషిస్తూ కార్బన్ సీక్వెస్ట్రేషన్‌కు దోహదం చేస్తాయి. భూమిలోని మట్టిని పరీక్షించి మధ్యలో సామర్థ్యం తెలుసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ అసిస్టెంట్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రెవెన్యూ గ్రామ సభల షెడ్యూల్



రాయల్ జర్నలిజం (రేపల్లె) డిసెంబర్ 05: ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గ్రామీణ మండలంలో ఈనెల ఆరవ తేదీ నుండి 2025 జనవరి 7వ తేదీ వరకు రెవెన్యూ గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆరవ తేదీన పేటేరు మోర్లవారిపాలెం, 10 వ తేది పెనుమూడి, చాట్రగడ్డ, 12న నల్లూరు నార్త్, నల్లూరు సౌత్, 13న కామరాజు గడ్డ నార్త్, కామరాజు గడ్డ సౌత్, 17న సింగ్ పాలెం, నల్లూరి పాలెం, 18న చోడయపాలెం, విశ్వేశ్వరం, 19న కైతేపల్లి, పిరాట్లంక, 21న బొందలగరువు వడ్డివారిపాలెం, 24న గంగడిపాలెం, చెన్నుపల్లివారిపాలెం, 26న రాజుకాల్వ, లంకెవానిదిబ్బ, 28న మొల్ల, తుమ్మల, 31న పోటుమెరక, 2025 జనవరి నాలుగవ తేదీన బేతపూడి, రేపల్లె పట్టణం, ఏడవ తేదీన కారుమూరు, అరవపల్లి గ్రామాల్లో రెవెన్యూ సభలు నిర్వహిస్తామని తహసీల్దార్ తెలిపారు. గ్రామ సభలకు సంబంధిత శాఖల అధికారులు అందరూ పాల్గొంటారని ప్రజలు వినియోగించుకుని తమ సమస్యలు పరిష్కరించుకోవా లని ఆయన కోరారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



రామసముద్రం.డిసెంబర్ 5రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల కేంద్రంలో ఉన్న భవిత కేంద్రం నందు గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం మండల విద్యాశాఖ అధికారిని శ్రీమతి హేమలత మరియు శ్రీ ఆంజనేయులు అధ్యక్షతన ఘనంగా జరిగినది ఎంఈఓ శ్రీమతి హేమలత గారు మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల సోదర భావంతో మెలగాలని వారు దైవంతో సమానులని కొనియాడారు రామసముద్రం తూర్పు పాఠశాల ప్రధానోపాధ్యా యిని కే హేమలత మాట్లాడుతూ కల్పిస్తున్న సౌకర్యాలు అన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపిరి. మండలంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క దివ్యాంగుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లయితే వారికి కావలసిన సౌకర్యాలు అన్నిటిని అందిస్తామని మరియు 10వ తరగతి చదివిన తర్వాత ఎవరైతే కాలేజీకి జాయిన్ జాయిన్ అయ్యే వారికి ఉచితంగా విద్యా సామాగ్రిని అందిస్తామని తెలియజేయడం జరిగినది. దివ్యాంగుల ఉపాధ్యాయులైనటువంటి శ్రీ నారాయణ స్వామి గారు మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను గూర్చి వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో పిల్లలకు ఆట పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగినది మరియు విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు భవిత సిబ్బంది జాన్ బాబు పుష్పరాజ్ మరియు ఎంఆర్సి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# నియోజకవర్గంలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

## టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



రాయల్ జర్నలిజం రాయచోటి, డిసెంబర్ 5: రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాయచోటి నియోజకవర్గంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వీటి పరిష్కారానికి సంబంధిత ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నియోజకవర్గంలో నీటి సమస్య పరిష్కరించేందుకు పలు గ్రామాలలో నూతన బోర్లు వేసి గ్రామాలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందని రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో బోరు వేసి శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా పలువురు బాధితులు తమ సమస్యలు పరిష్కరించాలని అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.

# బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు



రాయల్ జర్నలిజం (కాకుమాను)బికేపాలెం గ్రామంలో బాల్య వివాహం నిలుపు దల చేసిన అధికారులు..బాపట్ల దుర్గాదేవి (18 సం)అనే మహిళకు ఏడవ తారీఖు ఉప్పరపాలెం గ్రామంలో వివాహం జరుగుతుందని సమాచారం రావడంతో ముందుస్తు గా వివాహాన్ని నిలుపుదల చేశారు. అనంతరం బాలిక తల్లిదండ్రులతో మాట్లాడి 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం జరుపుకోవాలని, చిన్న వయ సులో వివాహం జరిపినట్లైతే చట్టరీత్యా నేరస్తులు అవుతారని, వివాహానికి హాజరైన పెద్దలు కూడా శిక్ష అర్హులు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ వెంకాయమ్మ, వీఆ ర్వో,పంచాయతీ కార్యదర్శి, మహిళ పోలీసుల, గ్రామ పెద్దలు ఉన్నారు.

# నేడు దుర్గమ్మ ఆలయంలో దీపారాధన



రామసముద్రం. డిసెంబర్ 5 రాయల్ జర్నలిజం. మండల కేంద్రంలో శ్రీనివా సపురం రోడ్డు దుర్గమ్మ మిట్టలో వెలసి ఉన్న దుర్గమ్మ ఆలయం నందు శుక్రవారం సాయ ంత్రం 6 గంటలకు దీపారాధన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అమ్మవారికి ఉదయం అభిషేకాలు నిర్వహించి విశేషాలంకరణ తీర్థ ప్రసాద వితరణ భక్తులకు దర్శన భాగ్యం కల్పించే సాయంత్రం దీపారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించి ధరించి ఈ దీపారాధనలో పాల్గొనాలని తెలిపారు.

# భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న "డా బి.ఆర్ అంబేద్కర్" 67 వ వర్ధంతిని విజయవంతం చేయండి

రామసముద్రం.డిసెంబర్ 5 రాయల్ జర్నలిజం. మండల మాల మహానాడు అధ్యక్షుడు కృష్ణప్ప మాట్లాడుతూ మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహం నందు శుక్రవారం ఉదయ%శీ% 9 గంటలకు మన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా బి.ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయనకు ఘన నివాళి అర్పించడం కోసం అందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని జరపాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు,నాయకులు మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోదరులు తప్పక హాజరుకావాలని తెలిపారు.

# ఉపాధ్యాయుడు పై దాడి కేసులో దోషులను కఠినంగా శిక్షించాలి

రామసముద్రం. డిసెంబర్ 5 రాయల జగన్. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల మురళి రామసముద్రం అధ్యక్షుడు అయుబ్ ఖాన్ మాట్లాడుతూ బుధవారం రోజు రాయచోటిలో జరిగిన ఉపాధ్యాయ మృతి సంఘటన చాలా బాధాకరమని తెలిపారు సభ్య సమాజం తలదించుకొనేలా జరిగిన ఈ సంఘటనపై ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, మృతి చెందిన ఇజాజ్ అహ్మద్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.పిల్లల పట్ల తల్లిదండ్రులు పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని తెలిపారు.ఇప్పటికైనా విద్యావ్యవస్థ పరిపుష్టికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల. ఎస్ టి యు ప్రధాన కార్యదర్శి రమాదేవి ఆర్థిక కార్యదర్శి సురేష్ నాయకులు



గాయత్రి,నరేంద్ర,షాహిర మరియు జిల్లా నాయ కులు,ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి

## ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



రాయల్ జర్నలిజం (రేపల్లె) డిసెంబర్ 05: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈనెల 6 నుంచి 2025 జనవరి 7 వరకు నిర్వహించనున్నట్లు ఆర్డీవో రామలక్ష్మి తెలిపారు. ప్రజలకు ఉపయోగపడేలా ప్రణాళికతో సదస్సులను నిర్వహించాలని ఆర్డీవో తహసీల్దార్లకు సూచించారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో గురువారం ఆమె తహసీల్దార్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, రైతులతో సమీక్ష నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను పూర్తిగా పరిష్కరించుకునేలా వారికి అధికారులు అవగాహన కలిగించాలన్నారు. ప్రజలు సంబంధిత రికార్డులతో వచ్చి సమస్యలకు పరిష్కారం పొందాలన్నారు. కార్యక్రమంలో రేపల్లె, వేమూరు నియోజకవర్గాల తహసిల్దారులు, టిడిపి, జనసేన సిపిఎం, బిజెపి నాయకులు, అభ్యుదయ రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుంచి రెవిన్యూ సదస్సులు

## జనవరి 8 వరకు నిర్వహణ



రామసముద్రం.డిసెంబర్ 5 రాయల్ జర్నలిజం.నేటి నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహి స్తున్నట్లు తహసిల్దార్ నిర్మలాదేవి ఓ ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ నేటి నుంచి జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సాదిస్తుందని తెలిపారు. గ్రామస్థాయిలో భూ వివాద పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఈ మేరా షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. 22 ఏ, ప్రి హోలార్డ్ భూ అక్రమణాలపై ఫిర్యాదులు స్వీకరిం చబ డును గ్రామ మండల జిల్లా స్థాయిలో షెడ్యూలు ప్రకటి ంచారని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజల నుంచి పిటీషనర్లతో పాటు ఆర్టిజిఎస్ పోస్టల్ ద్వారా అర్జీలు తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. సదస్సుకు నిర్వహణకు ముందే సదరు గ్రామానికి స మాచారం ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పాపారావు అభినందన సభకు జనసేన పార్టీ శ్రేణులు తరలిరావాలి



రాయల్ జర్నలిజం (రేపల్లె) డిసెంబర్ 05: రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపడుతున్న చిలకలపూడి పాపారావుకు కూటమి నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం కృష్ణాజిల్లా అవనిగడ్డలో అభినందన సభ నిర్వహిస్తున్నట్లు పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు రాజంశెట్టి మహేష్ తెలిపారు. ఈ మేరకు స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం అభినందన సభ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఇసుక పల్లి నుంచి పెనుమూడి -పులిగడ్డ వారిది మీదుగా అవనిగడ్డ వరకు భారీ ర్యాలీ అనంతరం అభినందన సభ జరుగుతుందన్నారు. ర్యాలీ, అభినందన సభకు టిడిపి, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అధికంగా తరలిరావాలని ఆయన కోరారు. ఆహ్వాన పత్రిక ఆవిష్కరణలో జనసేన పార్టీ నాయకులు మలిశెట్టి సాయి, దేవరపల్లి గురుబ్రహ్మేశ్వరరావు, దేవగిరి శంకర్, పరిసా పవన్ కళ్యాణ్, తోట లంకేష్, కొక్కిలిగడ్డ వంశీకృష్ణ, బచ్చు సాయి, అంజి పాల్గొన్నారు.

# బాలల చట్టాలు హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి



రాయల్ జర్నలిజం (కొల్లూరు) డిసెంబర్ 05: విద్యార్థుల దశ నుంచే బాలల చట్టాలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలని కొల్లూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. బాలల హక్కుల పై వంద రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం రావికం పాడు మండల పరిషత్ పాఠశాలలో బాలికలకు అవగా హన సదస్సు జరిగింది.ఈ సమావేశంలో విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం బాలలకు కల్పించిన హక్కులను తెలుసుకోవడంతోపాటు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే ఉన్నతాధికారులకు తెలియజేయాల న్నారు.బాలల హక్కులకు భంగం కలిగితే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కు ఫోన్ చేసి న్యాయం పొందాలన్నారు. అనంతరం బాలల హక్కులు, బాల్యవివాహాల నిర్మూలన, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాల నిర్మూలనపై విద్యార్థుల తో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వి సుబ్బారావు,కే శ్రీలక్ష్మి,జి ప్రసాద్, ఆశా కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# ఉచిత మెగా యునాని మెడికల్ క్యాంప్

రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 05: బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయబడుతుందని మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియజేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 8వ తేదీన హైదరాబాద్ లో పేరు గాంచిన మస్రికి యునాని వైద్యశాల డాక్టర్ సాధియా ఫాతిమా వైద్య బృందం చే పట్టణంలోని ఇస్లాంపేటలోని పెద్ద మసీదు వద్ద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయబడుతుందని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో ముఖ్యంగా స్త్రీ సంబంధిత వ్యాధులు, బిపి, షుగర్, రక్తహీనత, నరాల బలహీనత, కిడ్నీ సంబంధిత వ్యాధులు, గుండె సంబంధిత మొదలగు అన్ని రకాల వ్యాధులకు పరీక్షల నిర్వహించి ఉచిత మందులు ఇవ్వబడతాయని తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని



జిల్లాలోని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పూట్ట ఆదిశేషారెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరిరావు, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ గ్రామసభల్లో రైతుల సమస్యలు పరిష్కరించుకోవాలని తహసిల్దార్ పిలుపు



రాయల్ జర్నలిజం వీరబల్లి డిసెంబర్ 5:వీరబల్లి మండలంలో నేటి నుండి జనవరి 8 వరకు రెవిన్యూ గ్రామ సభలో నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ శ్రావణి పిలుపునిచ్చారు మండలంలోని రైతుల భూ తగాదాలు భూ సమస్యలు పరిష్కారం చేయడానికి రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని అందులో మీ సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు మీ సమస్యలు 45 రోజుల్లో పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని తెలిపారు ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొంటారు

# పంటల సస్యరక్షణ పై వ్యవసాయ సిబ్బందికి శిక్షణ



రాయల్ జర్నలిజం (పర్చూరు) డిసెంబర్ 05: రబీ సీజన్లో సాగుచేసిన పంటల సస్య రక్షణ చర్యలపై వ్యవసాయ అధికారులు, సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలని దర్శి ఉద్యానవన పరిశోధన స్థానం సీనియర్ శాశ్వత ఎం రవీంద్రబాబు తెలిపారు .గురువారం మార్టూరు, పర్చూరు , మరియు అద్దంకి సబ్ డివిజన్ పరిధిలోని 10 మండలాలకు సంబంధించిన రైతు సేవా కేంద్రాల వ్యవసాయ సిబ్బంది కి పర్చూరు మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏ డి ఏ మోహన్ రావు అధ్యక్షతన శిక్షణా కార్యక్రమం జరిగినది. సీనియర్ శాస్త్రవేత్త ఏం రవీంద్ర బాబు మిరప పంట సమగ్ర యాజమాన్య పద్ధతులు గురించి వ్యవసాయ సిబ్బందికి వివరించారు. మిరప, పంటలో వచ్చు వైరస్ తెగుళ్ల గురించి వివరించారు, మోతాదుకు మించి రసాయనాలు వాడొద్దని సూచించారు. భూసార పరీక్షలు చేయించుకుని తదనగుడంగా పంటలు సాగు చేయాలని చెప్పారు. రైతులు భూసారాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. అలాగే పర్చూరు సహాయ వ్యవసాయ సంచాలకులు పంటలబీమా పథకం గురించి వివరించి గ్రామాలలో రైతు సోదరకులకు ఈ పథకం పై అవగాహన కలిపించవ లసినదిగా తెలిపారు.. ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. శిక్షణ కార్యక్రమంలో ఏ డి ఏ లు టి. రత్నకుమారి ,కె వి శ్రీనివాస రావు, కె. ధన రాజ్, ఏ ఒ కిరణ్ కుమార్ 10 మండలాల వ్యవసాయ అధికారులు మరియు గ్రామ వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథావిష్కరణ మహోత్సవ ఆహ్వానం



రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 05: ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ కళా రత్న గుమ్మడి గోపాలకృష్ణ రంగస్థల నటన ప్రయోగ సాహితీవేత్త చరిత్ర పరిశోధకులు మన్నే శ్రీనివాసరావు రచించిన నవరస నాట్య కళానిధి కేఎస్ టి సాయి అనే గ్రంధావిష్కరణ శుక్రవారం సాయంత్రం జరుగుతుందని తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ రోటరీ క్లబ్ బాపట్ల సౌజన్యంతో అంతర్జాతీయ పద్మనాటక నట దర్శకులు రచించిన గ్రంథం విజయలక్ష్మిపురం రోటరీ కళ్యాణ మండపం నందు ఆవిష్కరించబడుతుంది తెలియజేశారు. ఈ గ్రంథ ఆవిష్కరణ కార్యక్రమానికి భావపురి కళాకారులు రచయితలు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు జీవీ బ్రహ్మం, వెంకటేశ్వర్లు, మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ప్రవేశ మార్గాలలో ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి అనంతరం అనుమతిస్తాం



## ఆహ్వాన పత్రాలు వున్నవారిని మాత్రమే అనుమతిస్తాం



రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 05: డిసెంబర్ 7 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు విచ్చేయనున్న నేపథ్యంలో జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సీఎం టూర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు, చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొం డయ్య, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి లతో కలిసి జిల్లా ఎస్పీ తుషార్ డూడి గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాం తాలు, సభా వేదిక వద్ద, పాఠశాల తరగతి గదులు, విద్యార్థుల తల్లులకు నిర్వహించే రంగ వల్లులు, తండ్రులకు నిర్వహించే టగ్గాఫ్ వార్ పోటీల నిర్వహణ ఏర్పాట్లు, తీసుకుంటున్న భద్రత చర్యలను పరిశీలించారు. అనంతరం హెలిపాడ్ నుండి మున్సిపల్ హైస్కూల్ వరకు ముఖ్యమంత్రి



వాహన శ్రేణి వెళ్లే మార్గాన్ని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో క్షుణ్ణంగా పరిశీలించారు. ఎక్కడ ఎటువంటి భద్రత చర్యలు తీసుకోవాలి, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా తీసుకోవలసిన చర్యల గురించి పోలీస్ అధికారులకు పలుసూ చనలు చేసినారు. ము ఖ్యమంత్రిని ఆహ్వానంచడానికి, కలిసేందుకు ప్రభుత్వం నుండి అనుమతి తీసుకొని హెలిపాడ్ వద్దకు వచ్చే ప్ర జా ప్ర తి ని ధు లు, ముఖ్యమైన వ్యక్తులు వేచివుండు ప్రదేశం వద్ద తగిన ముందస్తు భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని, వారి వాహనాల పార్కింగ్ ప్రదేశంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రవేశ మార్గాలలో ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వం నుండి అనుమతి పొందిన పాస్‌లు, ఆహ్వాన పత్రాలు వున్నవారిని మాత్రమే అనుమతించాలని పోలీస్ అధికారులకు సూచించారు. బందోబస్తు విధులు నిర్వహించడానికి వచ్చే పోలీస్ అధికారులు సిబ్బందికి శు



క్రవారం ఉదయం పాస్ పోర్టులు జారీచేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

# ఆకాశంలో ఓ అందమైన దృశ్యం అదే ఇంద్రధనస్సు



రామసముద్రం.డిసెంబర్ 5 రాయల్ జర్నలిజం. రామసముద్రం లో సుమారు రెండు మూడు గంటల మధ్యన గురువారం ఓ మోస్తారు వర్షం కురిసింది. ఆ వర్షం ఆగిన తర్వాత అడ్డ కొండకి ఆకాశంలో అద్భుతమైన అందమైన ఏడు రంగులతో ఓ ఇంద్రధనస్సు ఏర్పడింది. దాన్ని చూసి ప్రజలు ఎంతగానో ఆనందించారు. అసలు ఆ ఇంద్రధనస్సు అంటే ఏమిటో ఒకసారి తెలుసుకుందాం ఇంద్ర ధనుస్సు ఇది శక్షాత్తు దేవదేవేంద్రుడి ఇంద్రదేవుని విల్లు అని జైనులు, బౌద్దులు, హిందువులు, నమ్ముతారు సూర్యదేవుడి అన్నా గా దేవేంద్రుడు ఆకాశదేవుడు మెరుపు, ఉరుము, ఇలా వింతలు ఒకే ఒక దేవేంద్రుడికే ఇంద్ర దేవుడు సాధ్యం దృష్టి విద్యా సంబంధమయిన వాతావరణ శాస్త్ర సంబంధమయిన దృగ్విషయం. అది నీటిబిందువులపై కాంతి పరావర్తనం, వక్రీభవనం ద్వారా సంబవిస్తుంది. అది ఆకాశంలో రంగురంగుల చాపం రూపంలో ఉంటుంది. ఈ చర్య వల్ల రశ్మి (వెలుగు) వాతావరణం లోని నీటి బిందువులతో అంతఃపరావర్తనం చెంది, వర్ణానుసారం విఛ్ఛిన్నమయి ఏడు రంగులుగా మారుతుంది. అది ఒక అర్ధవృత్తాకారంలో రెండు అంచులూ భూమిలో ఉన్నట్టు, వృత్తాకారం ఆకాశం వైపుకున్నట్టు గోచరిస్తుంది. సూర్యరశ్మి ద్వారా తయారయ్యే ఇంద్రధనుస్సు, ఎల్లప్పుడూ సూర్యునికి వ్యతిరేక దిశలోనే కనిపిస్తుంది. ఇక రంగుల అమరికను బట్టీ ఇంద్రధనుస్సుని రెండు రకాలుగా



చెప్పొచ్చు. ఒకటి - ప్రాథమిక ఇంద్రధనుస్సుబీ రెండు ద్వితీయ ఇంద్రధనుస్సు. మొదటి ఇంద్రధనుస్సులో వృత్తం పై భాగంలో ఎరుపు,లోపలి భాగంలో ఊదా రంగులో ఉంటాయి. అదే ద్వితీయ ఇంద్రధనుస్సులో ప్రాథమిక ఇంద్రధనుస్సుతో పాటు అదే వర్ణాలు తిరగవేసి కనిపిస్తాయి. మొదటి రకం ఇంద్ర ధనుస్సు పరిపూర్ణ అంతఃపరావర్తనం ద్వారా జరిగితే,ద్వితీయ ఇంద్రధనుస్సు వాతావరణంలోని నీటి బిందువుల్లో రెండు మార్లు పరావర్తనం అవటం వల్ల తయారవుతుంది.ఇంద్రధనస్సు పూర్తి వృత్తాకాంలో ఉంటుంది, అయితే, సగటు పరిశీలకుడు ఒక చాపం మాత్రమే చూడగలడు. ఇది, తుంపరల ద్వారా భూమి పైన ప్రకాశిస్తూ కనిపిస్తుంది,పరిశీలకుడు యొక్క కన్ను సూర్యుడు నుండి ఒక రేఖ కేంద్రీకృతమైఉంటుంది. కావున మనం సగం చాపాన్ని మాత్రమే చుడగలుతున్నాము అని మన పురాణాలు పెద్దలు చెబుతుంటారు.

# పర్యాటకాంధ్ర సాకారం దిశగా 'పవన్' అడుగులు



రాజీ పడకుండా నిర్మాణాత్మక అడుగులేస్తున్నారు. ఇటీవల పవన్ కళ్యాణ్ ఢిల్లీకి టూర్ వెళ్లిన క్రమంలో కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర షెకావత్ ను కలవడం… ఆ మరుసటిరోజే కేంద్రం నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులివ్వడం ప్రత్యేక విశేషంగా చెప్పుకోవచ్చు.

రాష్ట్ర పర్యాటకాన్ని కొత్త మలుపు తిప్పే అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 172.34 కోట్ల రూపాయలు కేటాయించింది. పర్యాటక రంగ అభివృద్ధి కోసం మూల ధన పెట్టుబడికి ప్రత్యేక తోడ్పాటు-సాస్కి పథకంలో భాగంగా ఈ నిధులు ఇస్తోంది. ఒక రాష్ట్రానికి 2 ప్రాజెక్టులు చొప్పున నిధులు మంజూరు చేసిన తొమ్మిది రాష్ట్రాల్లో ఏపీ కూడా ఉంది. తొలి విడతగా 113.75 కోట్లను కేంద్రం విడుదల చేసింది. వీటిలో 75 శాతం ఖర్చు చేసి వినియోగ ధ్రువీకరణ పత్రం ఇచ్చాక మిగిలిన నిధులు కేటాయించనుంది.

**పర్యాటక పరుగులు:**

సాస్కి పథకంలో కేంద్రం ఇచ్చే నిధుల కోసం దేశ వ్యాప్తంగా 28 రాష్ట్రాలు మొదట పోటీ పడ్డాయి. ఎనిమిది రాష్ట్రాలు మధ్యలోనే వెనక్కి వెళ్లాయి. మిగిలిన వాటిలో 11 రాష్ట్రాలకు ఒకటి చొప్పున, 9 రాష్ట్రాలకు 2 చొప్పున ప్రాజెక్టులకు కేంద్రం నిధులు కేటాయించింది. సాస్కి పథకం కోసం అఖండ గోదావరి, గండికోటతో పాటు సూర్యలంక బీచ్‌నూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రతిపాదించింది. తొలివిడతగా రూ.113 కోట్లు కేంద్రం మంజూరు చేసింది. దీంతో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రాధాన్యత మేరకు పనులను సైతం ప్రారంభించే దశలో ప్రభుత్వం ఉంది.

**చారిత్రక ప్రదేశాలకు పూర్వ వైభవం:** రాజమహేంద్రవరంలో 127 ఏళ్ల చరిత్ర కలిగిన హేవలాక్ వంతెన పునర్నిర్మాణంతో పాటు పుష్కర ఘాట్ అభివృద్ధి జరగనుంది. ఈ రెండింటినీ అనుసంధానించి 'డైనమిక్ టూరిస్ట్ డెస్టినేషన్ (%ఇఎఋఎఙష ఎశీబతీఱర ణవర్‌ఱఅఫ్‌ఱశీఅ%)'గా తీర్చిదిద్దుతారు. చారిత్రక, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలకు



ఇది వేదిక కానుంది. హేవలాక్ వంతెనను పునర్నిర్మించి ఆ ప్రాంతంలో గ్లాస్ వంతెనలు, జలపాతాలు, అక్వేరియం టన్నెల్‌లను అభివృద్ధి చేయనున్నారు. పుష్కర ఘాట్‌ను ఆధ్యాత్మిక గమ్యస్థానంగా మార్చనున్నారు. అలాగే చుట్టూ ఉన్న పలు ఆలయాలను అభివృద్ధి చేస్తారు. కడియం నర్సరీ, గోదావరి కాలువ వంటి సాంస్కృతిక, చారిత్రక ప్రదేశాలకు పూర్వ వైభవం తీసుకురానున్నారు.

**పర్యాటకులకు మెరుగైన సదుపాయాలు :** ఏపీలో ముఖ్యమైన చారిత్రక, సహజ సిద్ధ ప్రదేశాల్లో ఒకటైన గండికోటను అమెరికాలోని గ్రాండ్ కాన్యన్ తరహాలో మరింత అభివృద్ధి చేయనున్నారు. వారసత్వ పరిరక్షణ, అద్భుత దృశ్యాల కాన్యన్ వద్ద సాహస పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారు. గండికోట సందర్శనకు వచ్చే పర్యాటకులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తారు. రెస్టారెంట్, టెంట్ సిటీ ఏర్పాటు,సేవా కేంద్రాలు, యాంఫీ థియేటర్ వంటివి అందుబాటులోకి తీసుకురానున్నారు. పెన్నానదిలో స్కై వాక్, జల క్రీడలు, తీగ వంతెన, పర్వత సైక్లింగ్, క్రూయిజ్‌లో విహారం వంటివి ప్రవేశ పెట్టాలని ప్రతిపాదించారు.

**జనవరిలో పనులు ప్రారంభం :** రెండు ప్రాజెక్టులకూ త్వరలో టెండర్లు పిలిచి వచ్చే సంవత్సరం జనవరిలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఇప్పటికే తెలియజేశారు.

**నూతన టూరిజం పాలసీతో…:** పర్యాటక రంగంలో ఏపీని దేశంలో అగ్రగామిగా నిలబెట్టాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా అడుగులు ముందుకు పడుతోన్నాయి. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించిన రాష్ట్రంగా చరిత్రలో ఏపీ పేరు లిఖితం కానుంది. పర్యాటక రంగం ద్వారా ఆర్థిక పురోభివృద్ధి, ఉపాధి కల్పన, సాంస్కృతిక మార్పిడిని పెంపొందించే విధంగా కొత్త టూరిజం పాలసీ తీసుకొచ్చారు. ప్రపంచ, భారతదేశ పర్యాటకులకు ప్రత్యేక పర్యాటక గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దాలని కూటమి ప్రభుత్వ ఆలోచనగా పెట్టుకుంది. ఇందులో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పటికే శాఖల మధ్య సమన్వయానికి సంబంధించి టూరిజం, ఎండోమెంట్, ఆర్‌అండ్ బీ శాఖలతో సమీక్ష చేశారు. పర్యాటక రంగంలో ఒక పర్యాటకుడు పెట్టే ఖర్చును రూ.1,700 నుండి రూ.25,000లకు తీసుకెళ్లేందుకు తగిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని నిర్ణయంచారు. పర్యాటక ప్రాంతంలో పర్యాటకుడు ఐదు రోజులు ఉండే విధంగా టూరిజం సర్క్యూట్ ల ఏర్పాటుకు నిర్ణయించారు. రాష్ట్రంలో టూరిజం హోటళ్లలో ఉన్న రూమ్ ల సంఖ్యను 3500 నుండి 10,000 కు పెంచబోతున్నారు. పీపీపీ విధానంలో రూ.25000 కోట్ల పెట్టుబడులు తీసుకురానున్నారు.

**యాంకర్ హబ్ ల ఏర్పాటు:**విశాఖపట్నం, అరకువ్యాలీ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతి ప్రాంతాల్లో 7 యాంకర్ హబ్ లుగా ఏర్పాటు చేయనున్నారు. అమరావతి - నాగార్జున కొండ, విశాఖపట్నం- తొట్లకొండ ప్రాంతాల్లో బుద్ధిస్ట్ సర్క్యూట్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తిపీఠాలు, శైవక్షేత్రాలు తదితర ఆలయాలను కలిపేలా 10 సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తారు. కోస్టల్ టూరిజం సర్క్యూట్ లో భాగంగా వైజాగ్, కాకినాడ, శ్రీకాకుళం, నెల్లూరు, మచిలీపట్నం ప్రాంతాల్లో 5 బీచ్ సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తారు. రివర్ టూరిజం సర్క్యూట్, 2 క్రూయిజ్ టూరిజం సర్క్యూట్ లు అభివృద్ధి చేస్తారు. శ్రీకాకుళం- విశాఖపట్నం, ఈస్ట్ గోదావరి- గుంటూరు, కర్నూలు- నెల్లూరులలో ఎకో టూరిజం సర్క్యూట్ లు రానున్నాయి.

ప్రఖ్యాత కోటప్పకొండ తిరుణాళ్లకు వచ్చే లక్షలాది మంది పరమశివుని భక్తులు కొత్తపాలెం నుండి కోటప్పకొండ మార్గంలో 8 కిలోమీటర్ల మేర రోడ్డు దెబ్బతిని భక్తులు ఇబ్బంది పడుతున్న విషయాన్న, ఇటీవల అసెంబ్లీ సమావేశాల సమయంలో ఉప ముఖ్యమంత్రి ఏభుఖుఋఅఖుశ్రీఖుఅ% దృష్టికి నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు గారు తీసుకొచ్చి, రోడ్డు మార్గం వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**రూ.3.90 కోట్లతో కోటప్పకొండ రోడ్డు నిర్మాణ పనులు:**

కోటప్పకొండకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ మంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఫిబ్రవరి 2025 లో కోటప్పకొండ తిరునాళ్ళు మొదలయ్యే నాటికి రోడ్డు పనులు పూర్తవ్వాలని దీనికి సంబంధించి పంచాయతీరాజ్ గ్రాంట్ నిధుల నుండి రూ. 3.90 కోట్ల నిధులకు ఆమోదం తెలిపే ప్రక్రియ మొదలుపెట్టడం జరిగింది. దీని ద్వారా ఈ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు మాత్రమే కాక, కొత్తపాలెం గ్రామ ప్రజలకు మార్కెట్ యార్డ్, పాఠశాల, వైద్యశాలకు ఏ ఇబ్బంది లేకుండా వెళ్లేందుకు ఈ రోడ్డు ఉపయోగపడనుంది.

# కర్నూల్లో హైకోర్టు బెంచ్ పైఏపీ సర్కార్ మరో కీలక అడుగు

అమరావతి: ఏపీలో హైకోర్టు విభజనపై ఇవాళ ప్రభుత్వం మరో అడుగు వేసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కర్నూల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసిన ప్రభుత్వం..కార్యనిర్వాహక ప్రక్రియను కూడా ప్రారంభించింది. ఇందులో భాగంగా హైకోర్టు రిజిస్ట్రార్ కు కర్నూల్లో బెంచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ న్యాయ శాఖ ఓ లేఖ రాసింది. ఇందులో పలు కీలక అంశాల్ని ప్రభుత్వం ప్రస్తావించింది.గతంలో యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీతో పాటు సీఎం చంద్రబాబు నిర్వహించిన సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు హైకోర్టు బెంచ్ ను కర్నూల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని న్యాయశాఖ కార్యదర్శి హైకోర్టు రిజిస్ట్రార్ కు లేఖ రాశారు. 1952లో కర్నూలు భాష ప్రయుక్తంగా ఏర్పాటైన ఆంధ్ర రాష్ట్రానికి రాజదానిగా ఉందని, ఆ తర్వాత హైదరాబాద్ కు రాజదాని మారిందని ఈ లేఖలో తెలిపారు. అప్పటి నుంచి కర్నూల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రజల నుంచి డిమాండ్ ఉందన్నారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత రాజధాని హైదరాబాద్ నుంచి అమరావతికి మారిందన్నారు.మద్రాస్ హైకోర్టుకు మదురైలో, కలకత్తా హైకోర్టుకు జల్పాయ్ గురిలో, అలహాబాద్ హైకోర్టుకు లక్నోలో, మధ్యప్రదేశ్ హైకోర్టుకు జలబ్ పూల్, గ్వాలియర్, ఇండోర్ లో, బోంబే హైకోర్టుకు నాగ్ పూర్, ఔరంగాబాద్, పనాజీలో, రాజస్థాన్ హైకోర్టుకు జైపూర్ లో, గౌహతి హైకోర్టుకు కోహిమా, ఐజ్వాల్, ఇంఫాల్, అగర్తల, షిల్లాంగ్, ఇటానగర్ లో బెంచ్ ల ఉన్నాయని గుర్తుచేశారు. హైకోర్టు ఉన్న కేంద్రం బయట కొత్త బెంచ్ లు ఏర్పాటు చేయాలంటే సీజేతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉమ్మడి అంగీకారం అవసరమని తెలిపారు.రాయలసీమలో విభజనకు ముందు నాలుగు జిల్లాలు ఉండేవని, ఇప్పుడు 8 జిల్లాలున్నాయని, దాదాపు కోటిన్నర జనాభా ఇక్కడ నివసిస్తున్నారని ఈ లేఖలో ప్రభుత్వం తెలిపింది. సీమలో జనాభా రాష్ట్ర జనాభాలో 25 శాతం కంటే ఎక్కువని, భూభాగం 43 శాతమని తెలిపింది. రాయలసీమ నుంచి అమరావతిలో హైకోర్టు దూరంగా ఉందని, కర్నూలు నుంచి కానీ కడప నుంచి విజయవాడకు ఒక్క రైలు కూడా లేదని పేర్కొన్నారు. ఈ ప్రాంతం నుంచి వచ్చే కేసులు మూడో వంతు ఉన్నాయని, ఇవన్నీ హైకోర్టులో పెండింగ్ కూడా ఉన్నాయని తెలిపారు. వీటిని దృష్టిలో ఉంచుకుని కర్నూల్లో బెంచ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# సిరులు కురిపిస్తోన్న తిరుమల శ్రీవారి హుండీ.. వరుసగా 33వ నెలా రూ.100 కోట్లకు పైగా..

అమరావతి :తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం మరోసారి రూ.100 కోట్లు దాటింది. వరుసగా 33వ నెల కూడా హుండీ ఆదాయం రూ.100 కోట్లకు పైగా నమోదైంది. నవంబర్ నెలకు సంబంధించి తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం రూ.111 కోట్లుగా అధికారులు తెలిపారు. దీంతో కలిపి ఈ ఏడాది ఇప్పటి వరకూ రూ.1253 కోట్లు హుండీ ఆదాయం వచ్చింది. డిసెంబర్ నెల మిగిలే ఉన్న నేపథ్యంలో 2024 ఏడాది గానూ శ్రీవారి హుండీ ఆదాయం రూ.1350 కోట్లకు పైగా ఉండొచ్చని అంచనా. మరోవైపు అక్టోబర్ నెలతో పోలిస్తే నవంబర్‌లో హుండీ ఆదాయం కాస్త తగ్గింది.కలియుగ ప్రత్యక్ష దైవం ఆ శ్రీనివాసుడు కొలువైన తిరుమలను దర్శించుకునే భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఎక్కడెక్కడి నుంచి శ్రీవారి దర్శనం కోసం భక్తులు తరలివస్తున్నారు. మొక్కులు చెల్లించుకుని శ్రీవారికి కానుకలు సమర్పించుకున్నారు. శ్రీవారి భక్తుల సంఖ్య పెరుగుతున్న విధంగా.. తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం కూడా సరికొత్త రికార్డులు నమోదు చేస్తోంది. ఇక ఈసారి కూడా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 100 కోట్లు దాటింది. వరుసగా 33వ నెల కూడా తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 100 కోట్ల రూపాయలకు పైగా నమోదైంది. నవంబర్ నెలకు సంబంధించిన లెక్కల ప్రకారం తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం రూ.111 కోట్లుగా ఉంది.ప్రతి నెలా పూర్తైన వెంటనే ఆ నెలకు సంబంధించిన లెక్కలను వెల్లడిస్తారు. ఈ ప్రకారం నవంబర్ నెలలో శ్రీవారి హుండీ ఆదాయం రూ.111 కోట్లుగా ఉంది. నవంబర్ నెలతో కలిపి ఈ ఏడాది తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం రూ. 1,253 కోట్లకు చేరింది. డిసెంబర్ నెల మిగిలి ఉన్న నేపథ్యంలో 2024 ఏడాది తిరుమల హుండీ ఆదాయం 1300 కోట్లు రూపాయలు దాటే అవకాశం ఉంది. మరోవైపు కొవిడ్ మహమ్మారి సమయంలో తిరుమలకు భక్తుల సంఖ్య తగ్గింది. ఆంక్షల నేపథ్యంలో తిరుమల దర్శనానికి వచ్చే భక్తులు కూడా తగ్గారు. ఆ తర్వాత సాధారణ పరిస్థితులు నెలకొనడంతో ఆంక్షలను సడలించారు. దీంతో భక్తుల సంఖ్య పెరిగింది.కొవిడ్ కారణంగా తగ్గిన శ్రీవారి హుండీ ఆదాయం 2022 మార్చి నుంచి వరుసగా రూ.100 కోట్లకు పైగా నమోదవుతోంది. ఈ ఏడాదిలో అత్యధికంగా అక్టోబర్ నెలలో రూ.127 కోట్లుగా నమోదైంది. అయితే అక్టోబర్ నెలతో పోలిస్తే నవంబర్‌లో కాస్త తగ్గి.. రూ.111 కోట్లుగా ఉంది. డిసెంబర్ నెలలోనూ వందకోట్ల వరకూ హుండీ ఆదాయం వస్తుందని అంచనా. దీంతో 2024 ఏడాదిలో తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం రూ.1350 కోట్లకు పైగా ఉండొచ్చు. మరోవైపు భక్తుల ద్వారా వచ్చే ఆదాయాన్ని టీటీడీ మౌలిక వసతుల కల్పన, శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు వినియోగిస్తూ ఉంటుంది. అలాగే టీటీడీ ఆధ్వర్యంలో నడిచే వివిధ దేవాలయాల నిర్వహణ సహా ఇతరత్రా వాటి కోసం ఉపయోగిస్తూ ఉంటారు. అలాగే బ్యాంకుల్లోనూ డిపాజిట్లు చేస్తుంటారు.

## అమరావతిలో స్థలం కొనుగోలుపై చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు.. ఒక్క మాటలో చెప్పేశారుగా



అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఇంటి నిర్మాణం కోసం స్థలం కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో చంద్రబాబు టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడగా.. రాజధానిలో ఇంటివారవుతున్నారంటూ మీడియా ప్రతినిధులు ప్రస్తవించారు. సీఎం చంద్రబాబు సరదా సమాధానం ఇస్తూ.. 'అది మా ఇంటి హెూం మంత్రి(భువనేశ్వరి) కుటుంబ సభ్యులు చూసుకుంటున్నారు' అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. రాజధాని నిర్మాణం మాత్రమే తాను చూస్తున్నాను అన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయానికి వెళ్లారు. స్వయంగా ఆయనే ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఈ క్రమంలో పలువురు మీడియా ప్రతినిధులు అమరావతిలో కొనుగోలు చేసిన స్థలం అంశాన్ని ప్రస్తావించగా చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజధానిలో ఇంటి వారవుతు న్నారుగా అంటూ మీడియా ప్రతినిధులు ప్రస్తావిం చగా.. రాజ ధాని నిర్మాణం మాత్రమే తాను చూస్తున్నానని.. అమరావతిలో ఇంటి నిర్మాణం 'మా 'హెూం' మంత్రి' చూసుకుంటారని భువనేశ్వరిని ఉద్దేశించి చంద్రబాబు సరదాగా నవ్వుతూ వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో కొంతమంది అధికారుల్లోనూ నిర్లక్ష్య వైఖరి వచ్చిందన్నారు చంద్రబాబు. కొంతమంది కొన్ని శాఖలకు సరిహద్దులు మార్చేసి ఏ సమస్య దేని పరిధిలోకి వస్తుందో అర్థం కానీ పరిస్థితి తెచ్చారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదు పరిష్కరించాలని ప్రభుత్వం తపన పడుతోందన్నారు. ఓవైపు రోజు వారి పరిపాలన చూసుకుంటూ ప్రజల హామీలు నెరవేర్చాల్సి ఉందన్నారు. ప్రజల ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇస్తూనే రోజు వారి కార్యక్రమాలు చేస్తామన్నారు.గత ప్రభుత్వ విధానాలతో ఆర్థిక ఇబ్బందులు, అవకతవకలు సహా అనేక చిక్కుముళ్లు ఉన్నాయన్నారు ముఖ్యమంత్రి. వీటన్నింటినీ సరిచేయాలంటే కొంత సమయం పడుతుందని వ్యాఖ్యానిం చారు. గ్రీవెన్స్‌లో వినతిపత్రాలు తీసుకోవడం మాత్రమే కాదు.. ప్రతి సమస్యను సీరియస్‌గా తీసుకొని ప్రాధాన్య క్రమంలో వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. అలాగే ప్రజలకు సంబంధించిన కొన్ని అసాధ్యమైన పనులు, కుటుంబ సమస్యలు ఉంటాయని.. వాటిని ఎంత మేర పరిష్కరించగలమో చూస్తామన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీని వేరొకరికి పంపిస్తే పనైపోయిందనుకుంటే కుదరదని.. ఎక్కడైనా సమస్యకు పరిష్కారం కావాల్సిందే అన్నారు. దీనిపై అధ్యయనం చేస్తున్నామన్నారు.చంద్రబాబు అమరావతిలో స్థలం కొనుగోలు చేశారు. రాజధాని గ్రామం వెలగపూడిలో 25 వేల చదరపు గజాల స్థలం (దాదాపు 5 ఎకరాలు) తీసుకున్నారు. ఈ మేరకు అక్కడ మట్టి పరీక్షలు కూడా చేశారు.. అక్కడ ఇంటితో పాటుగా భద్రత సిబ్బందికి గదులు, వాహనాల పార్కింగ్, లాన్స్ ఏర్పాటు చేయనున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు రైతుల నుంచి ఈ స్థలాన్ని కొనుగోలు చేశారు.. వారికి డబ్బులు కూడా చెల్లించారు. చంద్రబాబు కొనుగోలు చేసిన స్థలానికి నాలుగు వైపులా రోడ్లు ఉన్నాయి.. అలాగే రాజధానిలోని %జు% 6 రోడ్డుకు ఆనుకుని స్థలం ఉంది. అమరావతిలోని కార్యాలయాలు, ఇతర భవనాలకు సమీపంలోనే ఉంది.ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తుతానికి కృష్ణా నది ఒడ్డున ఉండవల్లి కరకట్ట మార్గంలోని లింగమనేనికి చెందిన గెస్ట్‌హౌస్‌లో నివాసం ఉంటున్న సంగతి తెలిసిందే. గత పదేళ్లుగా ఆయన అక్కడే ఉంటుండగా.. అమరావతి నిర్మాణం ఓ కొలిక్కి వచ్చిన తర్వాత రాజధానిలో సొంతిల్లు నిర్మించుకుం టానని గతంలో చెప్పిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తాజాగా అమరావతిలో స్థలం కొనుగోలు చేసి ఇంటి నిర్మాణానికి సిద్ధమయ్యారు. చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో కూడా సొంత ఇంటిని నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు.

## ఏపీలో వారందరికి ఉచితంగా స్కూటీలు.. ఒక్కొక్కటి రూ.లక్ష, పూర్తి వివరాలివే

అమరావతి : ఏపీ ప్రభుత్వం సంక్షేమంపై ఫోకస్ పెట్టింది.. వరుసగా పథకాలను అమలు చేస్తోంది. త్వరలోనే మరికొన్ని పథకాలను అమల చేయనుంది.. అలాగే దివ్యాంగులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దివ్యాంగులకు ఉచితంగా మూడు చక్రాల వాహనాలను అందజేయనుంది. ఈ మేరకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే మూడు చక్రాల వాహనాలను అందజేయ నుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. దివ్యాంగులకు తీపికబురు అందించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 100 శాతం రాయితీతో మూడు చక్రాల వాహనాలు (రెట్రోఫిటెడ్ మోటారు వాహనాలు) అందించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. ఈ మేరకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఆర్థికశాఖకు పంపించారు. ఈ మూడు చక్రాల వాహనాలకు సంబంధించి ఓటాన్ అకౌంట్ బడ్జెట్ నుంచి నిధులు విడుదలైన వెంటనే తదుపరి చర్యలు తీసుకుంటారు. ఈ మూడు చక్రాల వాహనాలను 2024-25 ఏడాదికి.. నియోజకవర్గానికి 10 మంది చొప్పున 1,750 మంది దివ్యాంగులకు అందించనున్నారు.ఈ మూడు చక్రాల ఒక్కో వాహనం ఖరీదు రూ.లక్ష వరకు ఉంటుందని



అంచనా వేస్తున్నారు అధికారులు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం వాహనాల పంపిణీకి రూ.17.50 కోట్ల వ్యయం అవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే టెండర్ల ప్రక్రియ నిర్వహించి నాలుగు నెలల్లో లబ్ధిదారులను ఎంపిక చేసి మూడు చక్రాల వాహనాలను పంపిణీ చేసేలా అధికారులు కసరత్తు చేయనున్నారు. వీలైనంత త్వరగా ఈ వాహనాలకు అందించే పనిలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ మూడు చక్రాల వాహనానికి సంబంధించి క్షేత్రస్థాయిలో దివ్యాంగుల నుంచి భారీ డిమాండ్ ఉంది. గత ప్రభుత్వ హయాంలో ఒక్కసారి మాత్రమే పంపిణీ చేసినట్లు చెబుతున్నారు. దాదాపు 4 వేల మంది దరఖాస్తు చేసుకుంటే 1,750 మందికి పంపిణీ చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రతి ఏటా మూడు చక్రాల వాహనాలను పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ ఏడాది 1,750 మందికి వాహనాలు అందించడంతోపాటు.. ఏటా ఇదే స్థాయిలో అర్హులను ఎంపిక చేసి ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది.రాష్ట్రవ్యాప్తంగా మూడు చక్రాల వాహనాల పంపిణీకి దివ్యాంగుల అర్హతలను ప్రభుత్వం నిర్ధారించింది. అది కూడా డిగ్రీ, ఆపై ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులకు.. కనీసం ఏడాదికి పైబడి స్వయం ఉపాధి రంగంలో ఉన్నవారికి ఎంపికలో తొలి ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తోంది ప్రభుత్వం. 70 శాతం, అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారు అర్హులు కాగా.. 18-45 ఏళ్ల మధ్య ఉన్నవారికి ఈ వాహనాలు అందిస్తారు. అంతేకాదు రూ.3 లక్షలలోపు ఆదాయ పరిమితి ఉండాలి. ఈ మూడు చక్రాల వాహనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయంటున్నారు దివ్యాంగులు. అంతేకాదు ఏపీ ప్రభుత్వం ఈ నెల నుంచి కొత్త పింఛన్‌లకు సంబంధించి దరఖాస్తుల్ని స్వీకరించనుంది. ఎవరైనా దివ్యాంగులు అర్హత ఉండి పింఛన్ రాకపోతే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అంతేకాదు కొత్త రేషన్ కార్డులకు కూడా దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.

## హెూటళ్లు, బహిరంగ వేడుకల్లో గొడ్డు మాంసం నిషేధం.. ప్రభుత్వం సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ : అసోం ప్రభుత్వం మూడేళ్ల కిందట గొడ్డు మాంసం వినియోగం విషయంలో చట్టం తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం అధిక సంఖ్యలో హిందువులు, జైనులు, సిక్కులు ఉండే ప్రాంతాలు, ఆలయాలు, వారి ప్రార్థనా స్థలాలకు 5 కిలోమీటర్ల పరిధిలో బీఫ్ అమ్మకాలు నిషేధం. తాజాగా ఈ చట్టంలో అక్కడి బీజేపీ ప్రభుత్వం మరిన్ని నిబంధనలు మార్చింది. ఇక నుంచి హెూటళ్లు, రెస్టారెంట్లు, బహిరంగ ప్రదేశాలకు దీనిని విస్తరించింది. వేడుకల్లో బీఫ్ వాడకం, దానితో చేసిన వంటకాలను నిషేధించింది.హెూటళ్లు, రెస్టారెంట్లు సహా బహిరంగ ప్రదేశాల్లో గొడ్డుమాంసం (బీఫ్)తో చేసిన వంటకాలను నిషేధిస్తూ అసోం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ బుధవారం ఒక ప్రకటన చేశారు. ఈ నిబంధనల్ని చట్టంలో చేర్చాలని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో బీఫ్ వినియోగానికి సంబంధించి ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టం పటిష్ఠంగానే ఉన్నా అందులో రెస్టారెంట్లు, హెూటళ్లతోపాటు మతపరమైన, సామాజిక కార్యక్రమాల సందర్భంగా గొడ్డు మాంసం వాడకంపై ఇప్పటి వరకూ నిషేధం లేదని తెలిపారు. గతంలో ఆలయాలకు సమీపంలో బీఫ్ తినడంపై నిషేధం ఉండేదని, తాజాగా బహిరంగ ప్రదేశాల్లో గొడ్డుమాంసం వినియోగాన్ని నిషేధించాలని తాజాగా నిర్ణయించినట్లు ఆయన తెలిపారు."అసోంలోని రెస్టారెంట్లు, హెూటళ్లు, బహిరంగ ప్రదేశాలు, వేడుకల్లో గొడ్డు మాంసం వినియోగం నిషేధించాలని నిర్ణయించాం..కాబట్టి హెూటళ్లు,రెస్టారెంట్లు, బహిరంగ ప్రదేశాల్లో పూర్తిగా బీఫ్ నిషేధిస్తున్నాం" అని సీఎం తెలిపారు. గతంలో ఆలయాలకు 5 కిలోమీటర్ల పరిధిలో గొడ్డు మాంసం వినియోగం నిషేధం అమల్లో ఉందని హిమాంత బిశ్వ శర్మ తెలిపారు. ముస్లింలు అధికంగా ఉండే సమగురిలో ఎన్నికల్లో గెలవడం కోసం బీజేపీ బీఫ్ పంపిణీ చేసిందని కాంగ్రెస్ చేసిన ఆరోపణలపై శర్మ విమర్శలు గుప్పించిన కొద్ది రోజుల తర్వాత ఈ ప్రకటన వెలువడటం గమనార్హం.



అసోంలో బీఫ్ నిషేధించాలని కోరుతూ రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ భూపేన్ కుమార్ బోరా తనకు లేఖ రాస్తే తాను సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి చెప్పారు. "సమగురిలో ఓడిపోయిన బాధలో కాంగ్రెస్ నేత రకీబుల్ హుస్సేన్ గొడ్డు మాంసం తినడం తప్పు అని ఒక మంచి విషయం చెప్పాడు, కాదా? ఓటర్లకు గొడ్డు మాంసం అందించడం ద్వారా కాంగ్రెస్-బీజేజీ ఎన్నికల్లో విజయం సాధించడం తప్పు అని ఆయన అన్నారు' అని శర్మ వ్యాఖ్యానించారు. 'ఓటర్లకు గొడ్డు మాంసం పంచి గతంలో కాంగ్రెస్ సమగురిలో గెలిచిందా? అని నేను తెలుసుకోవాల నుకుంటున్నాను. వారికి సమగురి గురించి బాగా తెలుసు. అంటే గొడ్డు మాంసం పంపిణీ చేసి గెలవచ్చా?'అని శర్మ ప్రశ్నించారు.కాగా, అసోంలో గొడ్డు మాంసం తినడం నేరం కాదు. కానీ, 2021లో అసోం ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ప్రకారం హిందువులు, జైనులు, సిక్కులు అధికంగా ఉండే ప్రాంతాలు, దేవాలయాలకు 5 కిలోమీటర్ల పరిధిలో బీఫ్ అమ్మకాలు నిషేధం. ప్రస్తుతం దానిని హెూటళ్లు, రెస్టారెంట్లు, బహిరంగ ప్రదేశాలకు విస్తరించారు.

## తీరనున్న సాధారణ ప్రయాణీకుల ఇక్కట్లు..

అమరావతి : ఎక్స్ప్రెస్, సూపర్‌ఫాస్ట్ రైళ్లలో జనరల్ బోగీల సంఖ్యను దశలవారీగా పెంచుతున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు రెండే జనరల్ కోచ్ లు ఉన్న రైళ్లలో ఆ సంఖ్యను నాలుగుకు చేరుస్తున్నట్లు పేర్కొన్నారు. అవి కూడా ఆధునిక పరిజ్ఞానం కలిగిన ఎల్.హెచ్.బి కోచ్ లు ఉంటాయని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు వెల్లడించారు. జోన్ పరిధిలోని 21 జతల రైళ్లకు అదనగా 80 ఎల్.హెచ్.బి బోగీలను అందుబాటులోకి తీసుకొస్తామన్న సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు.రైళ్లలో పేదలు ప్రయాణించే జనరల్ బోగీల రూపం కూడా మారబోతున్నది. ఇన్నాళ్లు రైళ్లలో పాతకాలం నాటి సాధారణ బోగీలే ఉన్నాయి. చాలా రైళ్లలో రెండే బోగీలు ఉండటంతో పేద ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. దాని కారణంగా జనరల్ బోగీల సంఖ్యను పెంచేందుకు రైల్వేబోర్డు కార్యాచరణ ప్రారంభించింది. కొత్తగా వస్తున్న జనరల్ బోగీలను



ఎల్.హెచ్.బి పరిజ్ఞానంతో తయారుచేసినవి ప్రవేశ పెడుతున్నారు. పాత తరం ఐసీఎఫ్ బోగీల్లో 90 సీట్లు ఉంటే.. ఎల్.హెచ్.బి బోగీల్లో సీట్ల సంఖ్య 100 ఉంటాయి. ఇందులో ఎక్కువ మంది ప్రయాణించే అవకాశం ఉంటుంది. ప్రమాదాలు జరిగినప్పుడు సైతం తక్కువ నష్టం ఉంటుందంటున్న రైల్వే అధికారులు.ఏసీ, స్లీపర్ క్లాస్ లలో మాత్రమే ఎల్.హెచ్.బి బోగీలను రైల్వే శాఖ ప్రవేశపెడుతూ వచ్చింది. కానీ తాజాగా ఇప్పుడు జనరల్ క్లాస్ లలో ఎల్.హెచ్.బి కోచ్ లను అందుబాటులోకి ఇస్తున్న సౌత్ సెంట్రల్ రైల్వే. ఇప్పటికే జోన్ పరిధిలో 19 ఎక్స్ ప్రెస్ రైళ్లకు ఎల్.హెచ్.బి కోచ్లను 66 కోచ్లను ప్రవేశపెట్టారు.గౌతమి, దక్షిణ్, నారాయణాద్రి తదితర ఎక్స్ప్రెస్ రైళ్లలో అదనంగా ఎల్.హెచ్.బి జనరల్ కోచ్ లు వచ్చాయి. రైల్వేశాఖ దేశవ్యాప్తంగా 370 రైళ్లలో అదనంగా ఎల్.హెచ్.బి బోగీలను దశలవారీగా జత చేస్తోందని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఫలితంగా రోజూ అదనంగా 70 వేల మంది ప్రయాణికులు జనరల్ బోగీల్లో ప్రయాణించేందుకు ఆస్కారం ఉంటుంది. సాధారణ ప్రయాణికులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.

# Election results challenge the Opposition unity

The electoral setbacks have exposed fractures within the INDIA alliance while the BJP has emerged stronger after the recently held state electionsThe aftermath of the recent election results in Maharashtra and Jharkhand has led to cracks within the Opposition coalition known as the INDIA alliance. Following these disappointing results, some partners in the INDIA bloc, such as the Aam Aadmi Party (AAP) and the Trinamool Congress, are focusing on their agendas and show little interest in collaborating for the current winter session of Parliament. AAP chief Kejriwal has announced that his party will go solo in Delhi Assembly polls, ruling out tie-up with Congress. The INDIA bloc hoped to consolidate anti-BJP votes in the capital.Still, Kejriwal's announcement signals a potential fracture in unity. Additionally, it seems unlikely that the Uddhav Thackeray coalition will work together in the upcoming civic election. Consequently, the immediate concern for these partners is to unite and collaborate effectively. However, achieving this is proving to be quite challenging.Every political party makes mistakes, but the successful ones learn and improve. The INDIA bloc aimed to defeat the BJP in the Lok Sabha polls, ultimately allowing the BJP to form a government with support from the JD(U) and the Telugu Desam Party. The Assembly polls lacked a joint strategy.Two key points stand out in the recent elections in Maharashtra and Jharkhand. First is the significant victory of the BJP-led NDA in Maharashtra.Second is the ease with which Hemant Soren retained his position in Jharkhand despite being jailed on allegations of corruption.Another important question is whether the Congress, NCP and the Uddhav faction of the Shiv Sena misinterpreted the signals on the ground. Did the BJP make errors in Jharkhand? The recent results reveal missed growth opportunities.It could have performed better if Congress had learned from past experiences and made necessary adjustments. Unlike the Pachmarhi or Shimla conclaves, there has been a lack of post-election analysis.The Grand Old Party is entirely under the control of Rahul Gandhi, the Leader of the Opposition, and his chosen associates. Rahul worked hard and campaigned, but the party could not deliver. The results suggest they have yet to learn from the recent Haryana Assembly elections, such as relying heavily on one leader, ignoring the others, and the wrong distribution of tickets despite being in a winning position.The most crucial aspect the Congress Party, NCP and the Uddhav fsction of Shiv Sena must address is the narrative. For the Congress, the focus on caste issues, defending the Constitution, and making personal attacks on the Prime Minister has not resonated with the voters. This disconnect is a clear sign that the party needs to reevaluate its strategy and focus on issues that truly matter to the electorate, such as the bread and butter issues.It is a pressing concern that needs alignment. Even earlier, Rahul Gandhi's Gandhi's attack on Savarkar did not garner any support for Congress; instead, it created friction between the Shiv Sena, which idolised Savarkar and Congress. These parties also did not realise the political impact of the BJP's parent organisation, RSS, which worked for the party's success.Maratha strongman Sharad Pawar must feel disheartened after losing his party and the election to his nephew, Ajit Pawar, whom he groomed. The warning signs became clear when Ajit joined the BJP, betraying his uncle to help form the government. The situation worsened when the Election Commission recognised Ajit's faction as the real Nationalist Congress Party (NCP), despite Sharad Pawar having founded and led it to power multiple times.This decision severely undermined Pawar,So must Uddhav Thackeray, son of Shivsena founder Bal Thackeray, who succeeded his father, lost the party and elections to his rebel Eknath Shinde, who helped BJP form the government in Maharashtra in a coalition. Both must introspect about what led to their loss of popularity.On the other hand, JMM, a partner in the INDIA bloc, has demonstrated how to win despite numerous challenges. JMM Chief Minister Hemant Soren and his wife, Kalpana, faced several hardships, including a jail sentence for Soren. The results of the bye-elections after the Assembly polls show that the BJP is not invincible.Elections in India happen almost continuously in various states, which means the election season never truly ends. The next significant event will be the Rajya Sabha elections for six seats on December 20. The National Democratic Alliance (NDA) is expected to win five of these six seats. At the same time, the Trinamool Congress is likely to secure one. If this prediction holds, the NDA will gain a majority in the Upper House, which could weaken the Congress Party's position in Parliament. There are currently eight vacancies: four in the nomination category and four in Jammu and Kashmir.Elections around the world highlight both victories and defeats. Each election offers valuable lessons regarding the successes and mistakes of the candidates and parties involved. These outcomes are not exclusively driven by generational change, as change is a constant process. Future generations must strive to advance their party. Ultimately, the true winner is the one who learns from their mistakes swiftly. Winners should avoid becoming complacent, while those who lose must stay motivated.

# ED's communication to Lokayukata police is politically motivated, says Siddaramaiah

Karnataka Chief Minister Siddaramaiah on Wednesday termed the ED's recent communication to the state Lokayukta police in connection with the MUDA site allotment case, as "politically motivated" and sent with an intent to influence them and the court.He repeatedly asserted that the Enforcement Directorate (ED) has no powers to investigate the case.Siddaramaiah is facing allegations of illegalities in the allotment of 14 sites to his wife Parvathi B M by the Mysuru Urban Development Authority (MUDA)."It is politically motivated. Tomorrow our writ appeal against the single bench order is coming up (before division bench in HC), if they have done it just ahead of it, what does it mean? First of all they (ED) dont have any powers to investigate, they cannot do it legally. Secondly, they have done this to influence the court," he said in response to a question on ED's letter to Lokayukta.Addressing reporters here, the CM said, "The Lokayukta is conducting the inquiry and they will have to submit a report. This has been done to influence them, to make them prejudicial. This is politically motivated and out of political malice."According to the ED, evidence of several irregularities has been detected in the transfer of 14 sites by the MUDA to Parvathi.The federal agency, in a recent communication sent to the Lokayukta police, claimed that its probe has also found that MUDA had "illegally" allotted a total of 1,095



sites in benami and other such transactions.The alleged illegal activities at MUDA "did not end" with the case of Parvathi as a total of 1,095 sites, with a market value of more than Rs 700 crore, were "illegally" allotted, according to an investigation report accessed by PTI and information from official sources.Reiterating that the ED has no powers to investigate the case, but still they are probing, the CM said, "The Governor had asked to investigate, the district court (special court) told Lokayukta police to investigate and submit a report by December 24. They (Lokayukta police) are investigating, but why are they (ED) writing a letter? What is their intention? Isn't it deliberate?""... there is no truth in it (the case). They (ED) are investigating the case, let them give the report independently? Why have they written a letter (to Lokayukta)? They may share the information, but it doesn't mean that they should write a letter and it should be released to the media," he said, adding that the intention is "totally, hundred per cent political."Siddaramaiah, his wife, brother-in-law Mallikarjuna Swamy and Devaraju -- from whom Swamy had purchased a land and gifted it to Parvathi -- and others have been named in the FIR registered by the Mysuru-located Lokayukta police establishment on September 27, following the Special Court order.On September 30, the ED filed an enforcement case information report (ECIR) to book the CM and others taking cognisance of the Lokayukta FIR, and is also probing the case.In the MUDA site allotment case, it is alleged that 14 compensatory sites were allotted to Siddaramaiah's wife in an upmarket area in Mysuru (Vijayanagar Layout 3rd and 4th stages), which had higher property value as compared to the location of her land which had been "acquired" by MUDA.The MUDA had allotted plots to Parvathi under a 50:50 ratio scheme in lieu of 3.16 acres of her land, where it developed a residential layout.Under the controversial scheme, MUDA allotted 50 per cent of developed land to the land losers in lieu of undeveloped land acquired from them for forming residential layouts.However, as the site allocation triggered a controversy, Parvathi wrote to MUDA asking it to cancel 14 sites allotted to her and the MUDA had accepted it.

# DMRC completes longest underground tunnel on Tughlakabad-Aerocity corridor



The Delhi Metro Rail Corporation (DMRC) on Wednesday completed the longest underground tunnel between the Tughlakabad Airforce Launching Shaft and Maa Anandmayee Marg on the Tughlakabad-Aerocity corridor of Phase-IV, an official statement said.A 105-metre-long tunnel boring machine (TBM) broke through at Maa Anandmayee Marg station this morning, after boring a 2.65-km-long tunnel, the statement added.Two parallel circular tunnels for up and down movement are being constructed on this stretch as part of the Aerocity-Tughlakabad corridor.The breakthrough on the other parallel tunnel is expected to be achieved in January 2025, it said.The new tunnel has been constructed at an average depth of around 16 metres and about 1,894 rings have been installed in the tunnel, with an inner diameter of 5.8 metres, it added.The tunnelling work posed significant technical challenges, including the relocation of a sewer line and navigation through hard rock strata.The tunnel has been built using the proven Earth Pressure Balancing Method (EPBM) technology, with a concrete lining made of precast tunnel rings, the statement said.These tunnel rings were cast at a fully mechanised casting yard set up in Mundka. The concrete segments were cured with a steam curing system to achieve early strength, it added.All necessary safety precautions were taken during the construction of the tunnel below existing built-up structures. Ground movements were monitored with highly sensitive instruments fixed on nearby structures, ensuring that there was no settlement, the statement said.As part of the Phase IV work approved so far, 40.109 kilometres of underground lines are being constructed. The Aerocity-Tughlakabad corridor has underground sections totalling 19.343 kilometres.

# CJI administers oath of office to Justice Manmohan as SC judge

Chief Justice of India Sanjiv Khanna on Thursday administered oath of office to Delhi High Court Chief Justice Manmohan as a judge of the Supreme Court.With the swearing-in of Justice Manmohan, the working strength of the apex court has risen to 33 against the sanctioned 34 judges, including the CJI.Justice Manmohan, 61, was administered oath of office during a swearing-in ceremony held in the apex court.The Supreme Court collegium had on November 28 recommended the elevation of Justice Manmohan to the top court.On December 3, Justice Manmohan was appointed as a judge of the apex court."In exercise of the powers conferred by clause (2) of Article 124 of the Constitution of India, the President is pleased to appoint Shri Justice Manmohan, Chief Justice, High Court of Delhi, to be a Judge of the Supreme Court of India, with effect



from the date he assumes charge of his office," read the official notification. Justice Manmohan stood at serial number two in the combined all-India seniority of high court judges and he was the senior-most judge in the High Court of Delhi."While recommending his name, the collegium has taken into consideration the fact that, at present, the bench of Supreme Court is represented by only one judge from the High Court of Delhi," read the apex court Collegium statement proposing his name.Justice Manmohan was appointed as a judge of the Delhi High Court on March 13, 2008, and was functioning as its chief justice since September 29, 2024.He was appointed as the acting chief justice of the Delhi High Court on November 9, 2023.He enrolled as an advocate in 1987 after obtaining a law degree from Campus Law Centre, Delhi University.Justice Manmohan is the son of late Jagmohan, a famous bureaucrat-turned politician who also served as the Governor of the erstwhile state of Jammu and Kashmir and the Lieutenant Governor of Delhi.The retirement age of Supreme Court judges is 65 years, while high court judges demit office at 62.

# INDIA bloc MPs protest over Adani issue in Parliament, wear jackets reading 'Modi Adani Ek Hai'



In an unusual protest, leaders of several INDIA bloc parties wore black jackets with stickers reading "Modi Adani Ek Hai" and "Adani Safe Hai" on them and raised slogans on the Parliament premises to demand a joint parliamentary probe into the Adani issue.Leader of Opposition in the Lok Sabha Rahul Gandhi, who put the sticker on his trademark white T-shirt, said Prime Minister Narendra Modi cannot get an investigation done against Adani Group chairman Gautam Adani as it would amount to getting a probe done against himself.Congress MPs including Priyanka Gandhi Vadra and lawmakers of several other opposition parties like RJD and the Left participated in the protest.Both Rahul Gandhi and Priyanka Gandhi demanded that a discussion on the indictment of Adani in a US court on charges of bribery and fraud must take place in Parliament and Prime Minister Narendra Modi must speak in the House on the issue.The protest took place in front of the steps of Parliament's Makar Dwar and not on the steps leading to it as a Lok Sabha Secretariat advisory and Speaker Om Birla had flagged the issue.A little later, the protesting MPs lined up in front of the Samvidhan Sadan and raised slogans against Modi and Adani there.The Lok Sabha Secretariat on Tuesday issued an advisory urging the MPs not to hold protests in front of Parliament gates, saying that such obstruction of movement could affect their safety and security.The opposition MPs had held a protest on the steps of Makar Dwar on Tuesday and Wednes day.The TMC has stayed away from the protests against Adani.The Congress and some other opposition parties have been demanding a joint parliamentary committee (JPC) probe following the indictment of Adani and other company officials in a US court.The Congress has said that Adani's indic tment "vindicates" its demand for a JPC inve stigation into the various "scams" involving the billionaire industrialist's conglomerate.

## Ready to go alone to Sambhal with police but not allowed: Rahul Gandhi



Leader of Opposition in Lok Sabha Rahul Gandhi, who was stopped at the Ghazipur border here on Wednesday, said he was ready to go alone to Sambhal with police but was not allowed.The Rae Bareli MP, his sister Priyanka Gandhi Vadra and other senior Congress leaders reached the Ghazipur border in the morning where heavy police force was deployed and barricades put up to stop them from entering Sambhal. Rahul Gandhi later left for Delhi."We are trying to go to Sambhal. Police is refusing, not allowing us. As the leader of opposition in Lok Sabha, it is my right to go... I said that I am ready to go alone, I am ready to go with the police but they did not accept that either," Rahul Gandhi said."Now they are saying that if we come back in a few days, they will let us go. This is actually against the right of the leader of opposition in Lok Sabha. I should be allowed to go," he told reporters.Holding up a copy of the Constitution in his hands, Gandhi said the police's decision was against democracy."We want to go to Sambhal and see what happened there. We want to meet the people but I am not being allowed my constitutional right. This is India where attempts are on to end the Constitution. But we will keep fighting," he added.Wayanad MP Priyanka Vadra said, "What happened in Sambhal was wrong. Rahul ji is the leader of opposition. He has the constitutional right. He is different from other people. He cannot be stopped. He has the constitutional right to go and meet the victims, he should be allowed."Curbs under Section 163 (power to issue an order in urgent cases of nuisance or apprehended danger) of the Bharatiya Nagarik Suraksha Sanhita (BNSS), which were set to expire on Sunday, have now been extended till December 31 in Sambhal. Sambhal District Magistrate Rajendra Pensia on Tuesday wrote a letter to the police commissioners of Gautam Buddh Nagar and Ghaziabad and the superintendents of police of Amroha and Bulandshahr districts, urging them to stop Rahul Gandhi at the borders of their districts."We will not permit Rahul Gandhi to Sambhal as prohibitory orders have been issued by the administration there. Police will stop Gandhi at UP gate," Ghaziabad Police Commissioner Ajay Kumar Mishra told PTI.He said ample police force has been deployed at the spot, he said.Tension had been brewing in Sambhal since November 19, when a Mughal-era mosque was surveyed on court orders following claims that a Harihar temple previously stood at the site.Violence erupted during a second survey on November 24 as protesters gathered near Shahi Jama Masjid and clashed with security personnel. Four people were killed in the violence and many more were injured.

## Jana Sena Leader's Shocking Threat to Allu Arjun!




The rivalry between the mega family and Allu Arjun fans is quickly escalating, not in terms of the stars themselves, but between the fans and the politics surrounding them. The tension reached new heights when Jana Sena leader Chalamala Shetty Ramesh Babu released a video with a barrage of harsh words aimed at Allu Arjun. His warning to the actor: apologize to his uncle, Megastar Chiranjeevi, or face consequences regarding the release of Pushpa 2.In the video, Ramesh Babu criticized Allu Arjun's rise to superstardom, claiming that it was only possible due to the support and legacy of Chiranjeevi. He further demanded that Allu Arjun humble himself by apologizing and even "sprinkle the bloody water" that had washed Chiranjeevi's feet, hinting that the Pushpa 2 movie release could be blocked otherwise. However, Allu Arjun's fans are standing their ground, showing no signs of backing down. They are confidently declaring that no matter what is said or done, Pushpa 2 will hit the screens and create the magic it was destined to.In the end, it seems like a battle of words and wills, with Arjun's fans unshaken and Ramesh Babu hoping his fiery words will somehow influence the film's fate. Let's see who gets the last laugh—whether it's the fans or the politics of the industry!

## Ahead Of Swearing In, Donald Trump Appoints New NASA Chief



The stage is set for the swearing in ceremony of Donald Trump as the president of United States and just days ahead of the same, the in-coming president has announced the new chief of NASA. He has taken to Twitter to introduce the new chief of this high-budgeted space organization.Trump announced that he is delighted to nominate Jared Isaacman, an accomplished business leader, philanthropist, pilot, and astronaut, as Administrator of the National Aeronautics and Space Administration (NASA). Jared will drive NASA's mission of discovery and inspiration, paving the way for groundbreaking achievements in Space science, technology, and exploration.Trump further add that for the the past 25 years, as the Founder and CEO of Shift4, Jared has demonstrated exceptional leadership, building a trailblazing global financial technology company. He also co-founded and served as CEO of Draken International, a defense aerospace company, for over a decade, supporting the U.S. Department of Defense, and our Allies.Jared's passion for Space, astronaut experience, and dedication to pushing the boundaries of exploration, unlocking the mysteries of the universe, and advancing the new Space economy, make him ideally suited to lead NASA into a bold new Era, Trump concluded on the matter. It is evident that Trump is bringing refromative changes for every major government department prior to his appointment.

## Is South Korea Cursed to Disappear Forever?



South Korea's future appears to be a ticking clock, dashing towards an inescapable quiet. With a birth rate falling to a stunning 0.72 per cent, the nation finds itself on the slope of a statistical emergency. This disturbing decrease signals not fair a contracting populace, but an approaching termination in the event that the drift proceeds. The adjustment of life is presently skewed, with the passing rate outpacing the birth rate, clearing out a void that develops more inauspicious with each passing year.The causes of this downturn are complex, but one key figure is the move in societal designs. Ladies are choosing to wed afterwards, or not at all, which in turn has definitely diminished their regenerative capacity. This alteration in the way of life, driven by financial weights, career needs, and changing social standards, is dissolving the establishment of South Korea's statistical structure. As fewer children are born, the once-thriving country faces the terrible reality of a quickly maturing masses.On the off chance that the slant endures, South Korea's populace, as of now around 55 million, is anticipated to dive to a fair 15 million in the another century. This fast decay would make a country as well scanty to maintain itself, economically or socially. The country's workforce would decrease, and the elderly would dwarf the youth, leading to a societal collapse. Such an emotional cha nge might render the nation unrecognizable, both in its physical and social nea rness.As the birth rate proceeds its descending winding, South Korea may without a doubt confront a future where its presence may be a memory. On the off cha nce that this emergency isn't tended to with critical solutions whether through migration, arrangement changes, or societal shifts the country may gotten to be the primary within the world to disappear due to statistic decrease. The clock is ticking, and the result appears unavoidable unless extreme measures are taken.










# పింక్‌బాల్ టెస్టుకు ఆస్ట్రేలియా ప్లేయింగ్-11 ఇదే..



అడిలైడ్‌లోని ఓవల్ మైదానంలో శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న పింక్ బాల్ టెస్టు మ్యాచ్‌కు ఆస్ట్రేలియా జట్టు తమ ప్లేయింగ్ ఎలెవన్‌ని ప్రకటించింది. పెర్త్ టెస్టు మ్యాచ్ సందర్భంగా గాయపడిన జోష్ హేజిల్‌వుడ్ రెండో టెస్టు మ్యాచ్‌కు దూరమయ్యాడు. దీంతోఅతనికి బదులుగా మరో పేసర్ స్కాట్ బోలాండ్ ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకున్నాడు. ఈ మ్యాచ్‌లో, ఉస్మాన్ ఖ్వాజా మరియు నాథన్ మెక్‌స్వీనీలు ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్నారు, మార్నస్ లాబుస్చెయిన్ మూడో స్థానంలో, స్టీవ్ స్మిత్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నారు. అలాగే వికెట్ కీపర్‌గా అలెక్స్ కారీ కనిపించనున్నాడు. పేసర్లుగా పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్ బౌలింగ్ చేయనున్నారు. అలాగే నాథన్ లియాన్‌ను స్పిన్ విభాగం బాధ్యతలను చూసుకోనున్నాడు.ఇక భారత జట్టు విషయానికి వస్తే.. కెప్టెన్ రోహిత్ శర్మ తిరిగి జట్టులోకి చేరనున్నాడు. అలాగే ప్రిన్స్ శుభ్ మన్ గిల్ కూడా బరిలోకి దిగే అవకాశముంది. దీని ప్రకారం, తొలి మ్యాచ్‌లో ఆడిన దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్ అడిలైడ్ టెస్టు మ్యాచ్‌కు దూరమయ్యే ఛాన్స్ ఉంది. వీరి స్థానంలో రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్‌లు ప్లేయింగ్ స్క్వాడ్‌లో కనిపించనున్నారు. ఇక్కడ రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్‌లు స్టార్టర్లుగా బరిలోకి దిగే అవకాశం ఉంది. శుభ్‌మన్ గిల్ మూడో స్థానంలో ఆడనుండగా, విరాట్ కోహ్లీ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. రిషబ్ పంత్, కేఎల్ రాహుల్ ఐదు, ఆరో స్థానాల్లో బరిలోకి దిగే అవకాశముంది.

**భారత్ ప్రాబబుల్ ప్లేయింగ్ ఎలెవన్:** రోహిత్ శర్మ (కెప్టెన్), కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్, నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్.

**ఆస్ట్రేలియా ప్లేయింగ్ ఎలెవన్:** ఉస్మాన్ ఖవాజా, నాథన్ మెక్‌స్వీనీ, మార్నస్ లాబుచెన్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచ్ మార్ష్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), పాట్ కమిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, స్కాట్ బోలాండ్.

## 'మా ఆడబిడ్డల చదువును అడ్డుకోవద్దు'.. తాలిబన్లపై గళమెత్తిన అఫ్గాన్ క్రికెటర్ రషీద్ ఖాన్




అఫ్గాన్ మహిళలకు నర్సింగ్ విద్యను నిషేధించాలన్న తాలిబన్ ప్రభుత్వం నిర్ణయాన్ని ఆ దేశ క్రికెటర్ రషీద్ ఖాన్ తీవ్రంగా ఖండించారు. ఈ విషయంపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన రషీద్ ఖాన్.. మాతృభూమిలో మహిళలపై విధించిన ఆంక్షలపై ఆందోళన, ఆందోళన వ్యక్తం చేశారు. ఆఫ్ఘనిస్తాన్‌లో మహిళలకు వైద్య శిక్షణను నిషేధిస్తూ తాలిబాన్ ప్రభుత్వ మంత్రి హిబతుల్లా అఖుంద్జాదా డిసెంబర్ 2న ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నిర్ణయంతో అఫ్గన్ మహిళలు ఇకపై నర్సింగ్, వైద్య శిక్షణను పొందలేదరు. ఈ నిర్ణయంపై ఆందోళన వ్యక్తం చేసిన రషీద్ ఖాన్ అన్ని రంగాలలో ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణలో మహిళా విద్య ప్రాముఖ్యతను నొక్కి చెప్పాడు. 'ప్రతి ముస్లిం స్త్రీ, పురుషులకు విద్య తప్పనిసరి. కానీ మా అక్కాచెల్లెళ్లకు వైద్య విద్య తలుపులు మూసుకుపోయాయన్న వార్త నాకు బాధ కలిగించింది. తాలిబన్ ప్రభుత్వ నిర్ణయంతో నేను తీవ్ర నిరాశకు గురయ్యాను. నర్సింగ్ కోర్సుల నుంచి ఆఫ్ఘన్ మహిళలను నిషేధిస్తూ మీరు తీసుకున్న నిర్ణయంపై ఒక్కసారి పునరాలోచించించండి. దయచేసి అందరికీ విద్య అందించండి' అని రషీద్ ఖాన్ కోరాడు.'దేశాభివృద్ధికి పునాది విద్యతోనే మొదలవుతుంది. మా అక్కాచెల్లెళ్లకు కూడా చదువుకునే హక్కు ఉంది. వైద్యరంగంతో పాటు వారు అన్ని రంగాలలో సమాజానికి సేవ చేయగలరు. మీరు ఈ నిర్ణయాన్ని పరిగణలోకి తీసుకుంటారని, మా సోదరీమణులకు విద్యను అందిస్తారని నేను ఆశిస్తున్నాను. అఫ్ఘనిస్తాన్ లోని వైద్య సంస్థలను మూసివేయడం మన దేశానికి అంత మంచిది కాదు. ఈ నిర్ణయం మహిళల భవిష్యత్తునే కాకుండా మన సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ప్రస్తుతం మన దేశం కీలక దశలో ఉంది. దేశానికి ప్రతి రంగంలోనూ, ముఖ్యంగా వైద్య రంగంలో నిపుణుల అవసరం ఉంది. ముఖ్యంగా మహిళా వైద్యులు, నర్సుల కొరత తీవ్రంగా ఉంది. ఇది నేరుగా మహిళల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది.'మా సోదరీమణులు, తల్లులకు వారి అవసరాలను నిజంగా అర్థం చేసుకునే వైద్య నిపుణులు అందించే సంరక్షణ అవసరం. కాబట్టి, ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలిం చవలసిందిగా నేను మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభ్యర్థిస్తున్నాను. అఫ్ఘన్ బాలికలు తమ విద్యాహక్కును తిరిగి పొందాలి. అప్పుడే వారు దేశాభివృద్ధికి తోడ్పడగలరు' అని రషీద్ ఖాన్ తన లేఖలో నొక్కిచెప్పారు. తాలిబన్ ప్రభుత్వ నిర్ణయాలపై ఆఫ్ఘనిస్థాన్ టీ20 జట్టు కెప్టెన్ రషీద్ ఖాన్ అసంతృప్తి వ్యక్తం చేయడం ఇదే తొలిసారి కాదు. అంతకుముందు, ఆఫ్ఘన్ జెండాను మార్చాలని ప్రతిపాదించిన తాలిబన్లపై రషీద్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు రషీద్ ఖాన్ మరోసారి మహిళా విద్య కోసం తన గళాన్ని పెంచాడు.

# 'పుష్ప: ది రూల్' మూవీ రివ్యూ




నటీనటులు: అల్లు అర్జున్-రష్మిక-ఫాహద్ ఫాజిల్-రావు రమేష్-జగపతిబాబు-సునీల్-అనసూయ-జగదీష్ భండారి-ఆదిత్య మీనన్-తారక్ పొన్నప్ప-అజయ్ తదితరులు
సంగీతం: దేవిశ్రీ ప్రసాద్
ఛాయాగ్రహణం: మిరస్లో కూబా
మాటలు: శ్రీకాంత్ విస్సా
నిర్మాతలు: రవిశంకర్ యలమంచిలి-నవీన్ యెర్నేని
కథ-కథనం-దర్శకత్వం: సుకుమార్

**'పుష్ప:ది రూల్'.. దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం. మూడేళ్ల కిందట పాన్ ఇండియా స్థాయిలో హిట్ అయిన 'పుష్ప: ది రైజ్'కు ఇది సీక్వెల్ కావడంతో అంచనాలు భారీ స్థాయికి చేరాయి. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'పుష్ప-2' ఆ అంచనాలను ఏమేర అందుకుందో చూద్దాం పదండి.**

**కథ:** కూలీగా మొదలుపెట్టి ఎర్రచందనం సిండికేట్ కు నాయకుడిగా ఎదిగిన పుష్ప (అల్లు అర్జున్).. తనకు అడ్డు వచ్చిన ఎస్పీ భన్వర్ సింగ్ షెకావత్ (ఫాహద్ ఫాజిల్)ను ఘోరంగా అవమానించడంతో అతను ప్రతీకారం కోసం ఎదురు చూస్తుంటాడు. పుష్ప ఆధ్వర్యంలో నడుస్తున్న ఎర్రచందనం స్మగ్లింగ్ కు షెకావత్ అడుగడుగునా అడ్డు తగులుతుండడం.. సిండికేట్లో కీలకమైన వ్యక్తిని చంపేయడంతో సమస్య తలెత్తుతుంది. ఈ పరిస్థితుల్లో సిండికేట్ అంతా కలిసి షెకావత్ కు పుష్పతో సారీ చెప్పించడానికి ప్రయత్నిస్తారు. కానీ సారీ చెప్పినట్లే చెప్పి పుష్ప అడ్డం తిరగడంతో సమస్య మరింత సంక్లిష్టంగా మారుతుంది. అదే సమయంలో అంతర్జాతీయ స్థాయిలో పుష్ప ఒక భారీ డీల్ ఒప్పుకుంటాడు. మరి షెకావత్ రూపంలో తలెత్తిన పెద్ద అడ్డంకిని అతనెలా దాటాడు... ఈ డీల్ పూర్తి చేశాడు.. పుష్ప-షెకావత్ పోరు ఎక్కడి దాకా వెళ్లింది.. ఈ ప్రశ్నలన్నింటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

**కథనం-విశ్లేషణ:** 'పుష్ప'లో హీరో ఒక సాధారణ కూలీగా మొదలుపెట్టి.. ఎర్రచందనం సిండికేట్ ను తన గుప్పెట్లోకి తీసుకునే డాన్ స్థాయికి ఎదుగుతాడు. ఈ జర్నీలో చాలా కథ ఉంటుంది. ఆ కథలో ఎన్నో మలుపులుంటాయి. బోలెడంత మంది విలన్లు.. వాళ్లు సృష్టించే అడ్డంకులు.. ఎత్తులు పై ఎత్తులు.. ఇవన్నీ కాక ఓవైపు హీరోకు ఇంటి పేరు లేకపోవడం వెనుక ఒక ఎమోషనల్ బ్యాక్ స్టోరీ.. ఇంకోవైపు ఓ అమ్మాయితో తనకో లవ్ స్టోరీ.. ఇవన్నీ కలిపి ఒక ప్యాకేజీలా అందించాడు సుకుమార్. కొన్ని లోపాలున్నప్పటికీ.. ఒక విస్తృతమైన కథ చూసిన ఫీలింగ్ కలుగుతుంది. ఆ పెద్ద కథలో అదిరిపోయే ఎలివేషన్లు.. పేలిపోయే యాక్షన్ ఘట్టాలతో 'పుష్ప' ప్రేక్షకులకు ఇవ్వాల్సిన హై ఇచ్చేసింది. ఐతే 'పుష్ప: ది రైజ్' ముగిసేసరికి.. హీరో ఆల్రెడీ పెద్ద రేంజికి ఎదిగిపోయాడు. ఇక అక్కడ్నుంచి ఇంకాస్త ఎత్తుకు ఎదగడం లేదా కింద పడడం.. మళ్లీ లేవడం తప్పితే కథగా చెప్పడానికి పెద్దగా స్కోప్ లేదు. మళ్లీ ఒక జర్నీ చూపించడానికి ఇక్కడ అవకాశమే లేదు. ప్రధాన పాత్ర జీరో నుంచి మొదలు పెట్టి ఒక స్థాయిని అందుకునేలా కథను నడిపిస్తే ప్రేక్షకులకు మంచి కిక్కు వస్తుంది కానీ.. ఆల్రెడీ ఒక స్థాయి అందుకున్న వ్యక్తి ప్రయాణాన్ని చూపిస్తే అందులో మజా ఉండదు. అందుకే 'పుష్ప' తరహా కథలకు సీక్వెల్ తీసి మెప్పించడం అంత తేలిక కాదు. ఐతే ఈసారి కథతో మెప్పించలేనని సుకుమార్ కు బాగానే తెలుసు కాబట్టి.. ప్రేక్షకులకు దాని మీద దృష్టి మళ్లని విధంగా మాయ చేసే 'ఎపిసోడ్ల' మీద ఆయన దృష్టిసారించాడు. ఊపిరి సలపనివ్వని ఎలివేషన్ సీన్లు.. ఉద్రూతలూగించే యాక్షన్ ఘట్టాలతో సినిమాను నింపేశాడు. కథ పలుచనవ్వడం ఒకింత నిరాశపరిచినా.. మాస్ కు పూనకాలు తెప్పించే హై ఓల్టేజ్ ఎపిసోడ్ల వల్ల 'పుష్ప: ది రూల్' పక్కా పైసా వసూల్ సినిమాగా తయారైంది.

మాస్ అందు సుకుమార్ మాస్ వేరు. ఆయన కూడా హీరో ఎలివేషన్ల మీద ఆధారపడతారు. ఓవర్ ద టాప్ మాస్ సీన్లు తీస్తారు. యాక్షన్ ఘట్టాలు టూమచ్ గానే కనిపిస్తాయి. కానీ ఆయన సినిమాల్లో హీరోకు అవసరం లేని బిల్డప్ ఉండదు. ఏదో ఫైట్ పెట్టాలి కాబట్టి ఫైట్ అన్నట్లు ఉండదు. ఎలివేషన్ కొంచెం అతి అనిపించినా.. అందులో ఒక రీజనింగ్ ఉంటుంది. ఫైట్ అతిశయంగా అనిపించినా.. అందులో ఒక లాజిక్ దాగి ఉంటుంది. ప్రతి సన్నివేశానికీ ఒక మెరుపు లాంటి ముగింపునివ్వడం ద్వారా సాధారణ మాస్ సన్నివేశాన్ని.. ఒక సగటు యాక్షన్ ఘట్టాన్ని కూడా ఆసక్తికరంగా మార్చే నైపుణ్యం ఆయన సొంతం. 'పుష్ప: ది రూల్'లో ప్రేక్షకులను చాలా ఎపిసోడ్లు ఎంగేజ్ చేసేలా తీర్చిదిద్దడంలో ఈ నైపుణ్యమే కనిపిస్తుంది. ఒక సీన్లో పుష్ప మనుషుల్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని షెకావత్ స్టేషన్లో పడేస్తాడు. పుష్ప అక్కడికెళ్లి వాళ్లందరినీ విడిపించుకుని వస్తాడు. ఐతే అతనేమీ అక్కడ ఫైట్ చేయడు. తన మనుషులతో విధ్వంసమూ సృష్టించడు. మరి ఏం చేసి వాళ్లను విడిపించుకు వస్తాడు అనే దాంట్లోనే సుకుమార్ మార్కు ఉంటుంది. కొంచెం సినిమాటిక్ లిబర్టీ తీసుకున్నా సరే.. గమ్మత్తుగా అనిపించేలా ఆ సన్నివేశాన్ని ముగించిన తీరుకు విజిల్స్ పడకుండా ఉండవు. అలాగే తన చేతిలో జరిగిన అవమానానికి పగబట్టేసి తన వ్యాపార సామ్రాజ్యానికి కూల్చేయడానికి సిద్ధపడ్డ షెకావత్ కు ఒక 'సారీ' చెబితే అంతా సద్దుమణిగే స్థితిలో పుష్ప ఏం చేస్తాడు అన్నది 'పుష్ప-2'లో మరో పేలిపోయే విషయం. ఈ ఎపిసోడ్ అయ్యేసరికి ప్రేక్షకులు కుదురుగా కూర్చోవడం కష్టం. 'పుష్ప-2'లో చాలా సీన్లు మామూలుగానే మొదలవుతాయి. కానీ మనం ఊహించని డైలాగ్స్.. మన అంచనాలకు అందని ఒక మెరుపు లాంటి ముగింపుతో సుకుమార్ స్వీట్ షాక్ ఇస్తాడు. హీరోకు ఎదురే లేనట్లు చూపించడం.. అతడికి టూమచ్ ఎలివేషన్ ఇవ్వడం కొంచెం ఇబ్బందిగా అనిపించినా.. మాస్ కోణంలో చూస్తే ఆయా ఎపిసోడ్లు ఇచ్చే 'హై' మాత్రం మామూలుగా ఉండదు.

ముందే అన్నట్లు 'పుష్ప: ది రూల్'కు కథ పరంగా సమస్య ఉంది. ఇందులో కథంటూ చెప్పుకోవడానికి పెద్దగా ఏమీ లేదు. 'పుష్ప: ది రైజ్' చివర్లోనే రెండో భాగంలో పుష్ప వెర్సస్ షెకావత్ పోరు చూడబోతున్నామని సంకేతాలు ఇచ్చేశాడు సుకుమార్. అందుకు అనుగుణంగానే ఇక్కడ కథ నడుస్తుంది. ఇద్దరి మధ్య నువ్వా నేనా అంటూ సాగే పోరే సినిమాలో చాలా భాగాన్ని ఆక్రమించేసింది. కానీ ఆ పోరును చాలా వరకు ఆసక్తికరంగానే చూపించాడు సుకుమార్. హీరోకు ఒక ఇంట్రో సీన్ సరిపోదని.. రెండుసార్లు ఎలివేషన్లతో కూడిన ఇంట్రోలు ఇచ్చిన సుకుమార్.. ఆ తర్వాత కూడా ఎలివేషన్ల మీదే దృష్టిపెట్టాడు. షెకావత్ రంగ ప్రవేశం చేసి హీరోకు బ్రేకులు వేశాకే కథ కొంచెం రక్తి కడుతుంది. విరామ సమయానికి ఇద్దరి మధ్య పోరు పతాక స్థాయికి చేరుకుని 'పుష్ప-2' రసపట్టులో పడుతుంది. ఇంటర్వెల్ బ్యాంగ్ లో ఉన్న హై రెండో అర్ధంలో కూడా కొనసాగి ఉంటే 'పుష్ప-2' రేంజే వేరుగా ఉండేది. కానీ ద్వితీయార్ధంలో భారమంతా 'జాతర' ఎపిసోడ్ మీద పెట్టేశాడు సుకుమార్. చూపు తిప్పుకోనివ్వకుండా చేసే జాతర ఎపిసోడ్ ఇటు యాక్షన్ పరంగా కిక్ ఇస్తూనే.. ఇంకోవైపు ఎమోషనల్ గా కూడా టచ్ చేస్తుంది. కానీ దానికి ముందు తర్వాత ఎపిసోడ్లలో బిగి తగ్గింది. షెకావత్ ముందు పుష్ప చేసే సవాలుతో తర్వాత వీరి పోరు వేరే స్థాయికి చేరుతుందనుకుంటాం. కానీ ఒక భారీ యాక్షన్ బ్లాక్ తో ఊరించి.. ఆ తర్వాత ఓ కామెడీ సీన్ పెట్టి ఉస్సూరుమనిపించేశాడు సుకుమార్. దీని వల్ల ఒక్కసారిగా ఇంటెన్సిటీ తగ్గిపోయింది. ఇక షెకావత్ మీదే మొత్తం కథను నడపడం బాగోదని.. చివరి అరగంటను మరోవైపు షిఫ్ట్ చేసి కొత్త విలన్ తో ఇంకో 'సినిమా' చూపించాడు దర్శకుడు. అది మిశ్రమానుభూతిని కలిగిస్తుంది. మాస్ కు పూనకాలు తెప్పించేలా సాగిన చివరి ఫైట్ ఓకే కానీ.. క్లైమాక్సులో ఇంకా ఏదో మిస్ అయిన ఫీలింగ్ అయితే కలుగుతుంది. యాక్షన్ ఘట్టం తర్వాత సినిమాకు ఇచ్చిన భావోద్వేగ ముగింపు మాత్రం బాగుంది. ఓవరాల్ గా చెప్పాలంటే.. 'పుష్ప-2'ను ఊర మాస్ ఎపిసోడ్లతో కూడిన ఒక ప్యాకేజీగా చెప్పొచ్చు. ఇందులో కథ తగ్గినా ఎలివేషన్లకు మాత్రం ఢోకా లేదు.

**నటీనటులు:** అల్లు అర్జున్ కెరీర్లో కచ్చితంగా పుష్ప పాత్ర ఒక మైలురాయిలా నిలిచిపోతుందనడంలో సందేహం లేదు. పుష్ప అనే పాత్రను నరనరానా జీర్ణించేసుకున్నట్లు అతను ఆ పాత్రతో వేసిన ఇంపాక్ట్ చాలా బలమైంది. మనం చూస్తున్నది అల్లు అర్జున్ అనే విషయాన్ని పూర్తిగా మరిచిపోయి పుష్పతో కలిసి ప్రయాణం చేస్తాం. ఆ పాత్రకు తగ్గట్లుగా అతను చూపించిన యాటిట్యూడ్.. తన హావభావాలు అన్నీ కూడా వేరే లెవెల్ అనిపిస్తాయి. జాతర ఎపిసోడ్లో బన్నీ పెర్ఫామెన్స్ అయితే పీక్స్ అన్నట్లే. పుష్ప ఇగోను టచ్ చేసినపుడు అతనెలా తయారవుతాడో బన్నీ తన పెర్ఫామెన్సుతో చూపించిన తీరు వావ్ అనిపిస్తుంది. శ్రీవల్లిగా రష్మిక మరోసారి మెప్పించింది. ఫస్ట్ పార్ట్ తో పోలిస్తే ఇందులో గ్లామర్ డోస్ పెంచింది. అలాగే పెర్ఫామెన్సూ అదరగొట్టింది. జాతర ఎపిసోడ్లో బన్నీతో పోటీ పడి నటించింది. విలన్ పాత్రలో ఫాహద్ ఫాజిల్ చెలరేగిపోయాడు. తెరపై తాను కనిపించిన ప్రతిసారీ ప్రేక్షకుల అటెన్షన్ రాబట్టాడు. రావు రమేష్ కు 'పుష్ప-1'తో పోలిస్తే ఇందులో పాత్ర ప్రాధాన్యం పెరిగింది. ఆయన చాలా బాగా చేశారు. జగపతిబాబే కొంచెం కృత్రిమంగా అనిపించారు. అజయ్ ఆఖరి సన్నివేశంలో బాగా చేశాడు. పుష్ప ఫ్రెండు కేశవగా జగదీష్ అలవాటైన రీతిలో నటించాడు. తారక్ పొన్నప్ప తక్కువ స్క్రీన్ టైంలో తన ప్రత్యేకతను చాటుకున్నాడు. సునీల్.. అనసూయలకు ఇందులో పెద్దగా స్కోప్ లేదు. శ్రీలీల 'కిసిక్' పాటలో కుర్రాళ్ల మతులు పోగొట్టింది. మిగతా ఆర్టిస్టులంతా ఓకే.

**సాంకేతిక వర్గం:** టెక్నికల్ గా 'పుష్ప-2'కు ఢోకా లేదు. దేవిశ్రీ ప్రసాద్ పాటలు బాగానే పేలాయి. పీలింగ్స్.. కిసిక్ సాంగ్స్ వినడానికే కాదు.. చూడ్డానికీ బాగున్నాయి. టైటిల్ సాంగ్ కూడా ఓకే. సూసేకి.. మెలోడీ వినసొంపుగా ఉంది. కానీ దాని చిత్రీకరణతో సుకుమార్ పెద్ద షాకే ఇచ్చాడు. అది మిక్స్డ్ ఫీలింగ్ ఇస్తుంది. దేవి నేపథ్య సంగీతం మాస్ కు పూనకాలు తెప్పిస్తుంది. జాతర ఎపిసోడ్.. క్లైమాక్సులో చెవుల తుప్పు వదలగొట్టేశాడు దేవి. ఎలివేషన్ సీన్లను తన ఆర్ఆర్ తో మరింత ఎలివేట్ చేశాడు. మిరస్లో కూబా ఛాయాగ్రహణం సూపర్బ్. విజువల్స్ అదిరిపోయాయి. ఆర్ట్ వర్క్ కూడా చాలా బాగుంది. ముఖ్యంగా జాతర ఎపిసోడ్లో ఆర్ట్ డైరెక్టర్.. సినిమాటోగ్రాఫర్ పనితనం ప్రశంసనీయం. నిర్మాణ విలువలు గొప్పగా ఉన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ ఎంతమాత్రం రాజీ పడలేదు. పాటల లిరిక్స్.. డైలాగ్స్ చాలా బాగున్నాయి. "ఏంది సామి పీడ కల వచ్చిందా" అని శ్రీ వల్లి అడిగితే.. "నిజం కంటే పీడ కల ఏముంది" అంటూ ఇంటి పేరు లేక తను పడే బాధను పుష్ప చెప్పడం సూపర్బ్. అలాగే హెలికాప్టర్ ఎక్కాక కాలు మీద కాలేసుకోమంటే పుష్ప చెప్పే డైలాగ్ కూడా అదిరింది. స్క్రిప్టు రూపకల్పనలో సుకుమార్ చాలామంది సాయం తీసుకున్నట్లు టైటిల్ క్రెడిట్స్ చూస్తే అర్థమవుతుంది. అయినా సినిమా అంతటా తన మార్కు ఉండేలా చూసుకున్నాడు. సుకుమార్ కష్టమంతా తెరపై కనిపిస్తుంది. ఆయనలో ఇంత మాస్ ఉందా అనిపించేలా ఊర మాస్ గా ఎపిసోడ్లను తీర్చిదిద్దాడు. కథాకథనాల పరంగా 'రంగస్థలం' సహా కొన్ని చిత్రాల్లో సుకుమార్ చూపించిన బ్రిలియన్స్.. క్లాస్ టచ్ ఇందులో లేదన్నది వాస్తవం. కానీ తన మార్కుతోనే ఆయన మాస్-ఎలివేషన్ సన్నివేశాలను తీర్చిదిద్దిన విధానం మాత్రం ప్రేక్షకులను అలరిస్తుంది. తన బ్రిలియన్స్ తో పరిమిత వర్గాన్ని మెప్పించడం కంటే.. కొంచెం స్థాయి తగ్గించుకుని అయినా ఎక్కువమందిని ఎంటర్టైన్ చేయడమే ధ్యేయంగా ఆయనీ సినిమా తీసినట్లు అనిపిస్తుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM